RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 274 ఆదివారం 04 - 05 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## పహల్గాం దాడిపై ఎన్ఐఏ రిపోర్ట్

- ‘త్వరలోనే’ కేంద్రానికి అందజేత
- పహల్గాం దాడిపై ప్రాథమిక నివేదిక తయారు చేసిన జాతీయ దర్యాప్తు సంస్థ
- హెూం మంత్రిత్వశాఖకు సమర్పించే అవకాశం!
- దాదాపు 150 మంది సాక్షులు చెప్పిన సాక్ష్యాలు
- ఆ ఉగ్రవాదులు ఇంకా కశ్మీర్‌లోనే ఉన్నారు!




## ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీగా మైక్రోసాఫ్ట్

- ఆపిల్‌ను వెనక్కినెట్టిన మైక్రోసాఫ్ట్
- మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ 3.235 ట్రిలియన్ డాలర్లు
- ఆపిల్ విలువ 3.07 ట్రిలియన్ డాలర్లు
- క్లౌడ్, ఏఐ సేవలకు బలమైన డిమాండ్‌తో మైక్రోసాఫ్ట్ షేర్ల దూకుడు
- దిగుమతి సుంకాల ప్రభావంతో ఆపిల్ షేర్లు ఈ ఏడాది 18 శాతం పతనం




## తెలంగాణలో 32 జిల్లాల మీదుగా జాతీయ రహదారులు




- గత పదేళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల పొడవు రెట్టింపు
- 2,500 కి.మీ నుంచి 5,200 కి.మీకి పెరిగిన జాతీయ రహదారులు
- రహదారుల అనుసంధానానికి మోదీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- హైదరాబాద్-శ్రీశైలం, విజయవాడ మార్గాల విస్తరణకు ప్రణాళికలు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

## ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులే తమకు వెన్నుదన్ను అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క - మిగతా 2 లో

- అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులే తమకు వెన్నుదన్ను
- తామెల్లపుడు ఉద్యోగుల పక్షాన ప్రజల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేసాం
- ఉద్యోగులను, ప్రజలను కాపాడుకోవాదం తమ బాధ్యత

## ప్రధాని మోదీతో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి భేటీ




- ప్రధాని మోదీతో అరగంట పాటు ఒమర్ అబ్దుల్లా భేటీ
- శనివారం ఢిల్లీలోని ప్రధాని నివాసంలో సమావేశం
- పహల్గామ్ ఉగ్రదాడి సహా పలు అంశాలపై సంప్రదింపులు

## 42 సార్లు ఢిల్లీలో రేవంత్ చక్కర్లు




- సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లడం వల్ల లాభం కంటే నష్టం ఎక్కువ
- తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గం
- బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు

## ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ టాప్


- ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానం
- రైతుల పట్ల ప్రభుత్వం సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శనం
- సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదు
- మంత్రి ఉత్తమ్‌కుమార్



ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు.నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండలో - మిగతా 2 లో

## క్షిపణి పరీక్షలతో పాక్ కవ్వింపు

- పాక్ కవ్వింపు చర్యలు తీవ్రతరం
- ‘అబ్దాలీ’ క్షిపణి పరీక్ష
- బాధ్యతారాహిత్యంతో పాక్ ఉద్రిక్తతలు పెంచుతోందంటూ భగ్గుమన్న భారత్
- 450 కిలోమీటర్ల రేంజ్ కలిగిన ఈ క్షిపణి పరీక్ష విజయవంతం అయిందని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటన



పహల్గాం ఉగ్రదాడి తర్వాతి నుంచి సరిహద్దుల్లో కాల్పుల విరమణ ఒపందాన్ని ఉల్లంఘిస్తూ వస్తున్న పాకిస్థాన్ సైన్యం కవ్వింపు చర్యలను మరింత తీవ్రతరం చేసింది. ఈ క్రమంలోనే అబ్దాలీ వెపన్ సిస్టమ్ అనే బాలిస్టిక్ క్షిపణిని శనివారం పరీక్షించింది. 450 కిలోమీటర్ల రేంజ్ కలిగిన ఈ క్షిపణి పరీక్ష విజయవంతం అయిందని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. భూతలం నుంచి భూతలంలోని లక్ష్యాలను ఈ మిస్సైల్ ఛేదించగలదని వెల్లడించింది.‘ఇండస్’ పేరుతో నిర్వహిస్తున్న సైనిక విన్యాసాల్లో భాగంగా ఈ క్షిపణిని పరీక్షించామని పాక్ తెలిపింది. “భద్రతా బలగాల సన్నద్ధత, - మిగతా 2 లో

## రేషన్ కార్డుదారులకు ఏపీ ప్రభుత్వం తీపికబురు




ఏపీలో రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈ కేవైసీ చేసుకునేందుకు గడువును పెంచుతూ నిర్ణయం తీసుకుంది సర్కార్.ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఓ గడువును కూడా విధించింది. ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది సర్కార్. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు - మిగతా 2 లో

- కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్
- ఈ కేవైసీ చేసుకునేందుకు గడువును పెంచుతూ నిర్ణయం
- గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి

## 42 సార్లు ఢిల్లీలో రేవంత్ చక్కెర్లు ..



ఢిల్లీకి 42 సార్లు వెళ్లినా సాధించింది గుండు సున్నా అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు.. ఈ మేరకు ఆయన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లడం వల్ల లాభం కంటే నష్టం ఎక్కువ జరిగిందంటూ పేర్కొన్నారు.. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటుందని మండిపడ్డారు.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా నరేగా పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు.

## ప్రధాని మోదీతో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి భేటీ

జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి అధికారిక నివాసంలో వీరిద్దరి మధ్య భేటీ జరిగిందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశం సుమారు 30 నిమిషాల పాటు కొనసాగింది.ఇటీవల జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడితో సహా పలు కీలక అంశాలపై ప్రధానమంత్రి మోదీ, ఒమర్ అబ్దుల్లా చర్చించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఈ దాడి ఘటన అనంతరం నెలకొన్న పరిస్థితులు, భద్రతాపరమైన అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం.గత నెల 22వ తేదీన పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన విషయం తెలిసిందే. ఈ విషాద సంఘటన తర్వాత ప్రధానమంత్రి మోదీ, ఒమర్ అబ్దుల్లా నేరుగా సమావేశం కావడం ఇదే మొదటిసారి.

## ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ టాప్

మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు.సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు.

## ఏపీలో రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం తీపికబురు

ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేదు. పలు కారణాలతో ప్రజలు ఈ కేవైసీని పూర్తి చేయలేకపోయారు. ఈ క్రమంలో ఇలాంటి వారికి కోసం ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈ కేవైసీ చేసుకునేందుకు గడువును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది.కాగా.. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ ప్రక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. అందులో భాగంగానే జనవరిలోనే ఈకేవైసీ ప్రక్రియను ప్రారంభించింది. ఈకేవీసీ పూర్తి చేసుకునేందుకు ఏప్రిల్ 30 వరకు గడువు విధిస్తూ.. ఆలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయని పక్షంలో రేషన్ సరుకులు నిలిపివేస్తామని అధికారులు ప్రకటనలు ఇచ్చారు. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు. అయితే కొన్ని కారణాల వల్ల చాలా మంది ఈకేవైసీని పూర్తి చేయలేకపోయారు. అలాంటి వారి కోసమే మరో రెండు నెలల పాటు గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది ఏపీ ప్రభుత్వం.

**కారణాలు ఇవే..**

ఆన్‌లైన్‌లో ఈకేవైసీని చేసుకునేందుకే చాలా మంది ముందుకు వచ్చారు. అయితే చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడ్డారు. దీంతో రేషన్ డీలర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. కానీ ఈకేవైసీ చేసేందుకు కొందరు రేషన్ డీలర్లు డబ్బులు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే ప్రజలు వెళ్లే సమయానికి రేషన్ షాపులు క్లోజ్ అవడం కూడా ఒక కారణమనే చెప్పుకోవచ్చు. అంతే కాకుండా చాలా మంది విద్యార్థులు వేరే ప్రాంతాల్లో ఉంటూ చదువకోవడం వల్ల కూడా వారు ఈ కేవైసీని చేసుకోలేకపోయారు. ఈ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి రావడంతో ఈకేవైసీ చేసుకునేందుకు గడువు పెంచాలని నిర్ణయించింది. అందులో భాగంగా జూన్ 30 వరకు ఈకేవైసీ చేసుకునేందుకు వెసులుబాటు కల్పించింది.ప్రతీ ఒక్కరు కూడా ఈ కేవైసీ చేసుకునేలా చూస్తామని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. అంతే కాకుండా చాలా ప్రాంతాల్లో ప్రజలు వేరే ఇళ్లకు వెళ్లిపోవడంతో వీరంతా కూడా ఈ కేవైసీ చేసుకోవాల్సి ఉంది. వీరంతా కూడా వారు ఎక్కడైతే రేషన్ తీసుకుంటారో అక్కడే ఈ కేవైసీ చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూన్ 30 లోపు ఈ కేవైసీని మీ దగ్గరలోని రేషన్ డీలర్ల వద్ద లేదా ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మున్ముందు ఈ కేవైసీ ఉంటే రేషన్ సరుకులు పొందే అవకాశం ఉంటుందని.. లేకపోతే రేషన్ సరుకులు నిలిచిపోయే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. సో.. ఇప్పటి వరకు ఈకేవైసీ చేసుకోని వారు వెంటనే ఆ ప్రక్రియను పూర్తి చేసి రేషన్ సరుకులు పొందండి.

# క్షిపణి పరీక్షలతో పాక్ కవ్వింపు

మొదటిపేజీ తరువాయి

సాంకేతిక ప్రమాణాల తనిఖీకి సంబంధించిన చర్యల్లో భాగంగానే ఈ క్షిపణిని పరీక్షించాం. మిస్సైల్‌లోని అత్యాధునిక నేవిగేషన్ వ్యవస్థ, లక్ష్యాన్ని ఛేదించే సామర్థ్యాన్ని పరీక్షించాం" అని పాకిస్థాన్ ప్రభుత్వం వెల్లడించింది. "దేశపు జాతీయ భద్రతను పరిరక్షించే స్థాయిలో సైన్యం సన్నద్ధతను, సాయుధ సామర్థ్యాలను కలిగి ఉందని ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, త్రివిధ దళాల అధిపతులు పూర్తి విశ్వాసాన్ని వెలిబుచ్చారు" అని పాక్ ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

**అది తీవ్రమైన కవ్వింపు చర్యే : భారత సైనిక వర్గాలు**

అబ్దాలీ వెపన్ సిస్టమ్‌ను పాకిస్థాన్ పరీక్షించడాన్ని తీవ్రమైన కవ్వింపు చర్యగా పరిగణిస్తున్నామని భారత సైనిక వర్గాలు పేర్కొన్నాయి. పాకిస్థాన్ అత్యంత బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తూ ప్రమాదకర రీతిలో ఉద్రిక్తతలను పెంచుతోందని తెలిపాయి. భారత్‌తో సైనిక ఉద్రిక్తతలను పెంచుకోవాలనే దురుద్దేశం పాకిస్థాన్‌లో స్పష్టంగా కనిపిస్తోందని రక్షణరంగ పరిశీలకులు అంటున్నారు. అరేబియా సముద్రంలోనూ భారత్‌తో ఉద్రిక్తతలను పెంచుకునేలా పాక్ నౌకాదళం కవ్వింపులకు దిగుతోందని భారత సైనిక వర్గాలు మండిపడుతున్నాయి. ఇందులో భాగంగానే పాక్ నౌకాదళం సైనిక విన్యాసాలు చేస్తూ, భారత్‌కు హెచ్చరికలు జారీ చేసే ప్రయత్నాలు చేస్తోందని అంటున్నారు.పహల్గాం ఉగ్రదాడి తర్వాత సింధూ నదీజలాల పంపిణీ ఒప్పందం అమలును భారత్ నిలిపివేసింది. దానిపైనా పాకిస్థాన్ తీవ్ర స్వరంతోనే



విరుచుకుపడిందని భారత సైనిక వర్గాలు గుర్తు చేస్తున్నాయి. సింధూ నదీజలాలను భారత్ ఆపితే యుద్ధ చర్యగా పరిగణిస్తామని పాకిస్థాన్ హెచ్చరించడాన్ని కవ్వింపుగానే పరిగణించాల్సి ఉంటుందని అంటున్నాయి.

# ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీగా మైక్రోసాఫ్ట్

మొదటిపేజీ తరువాయి




టెక్నాలజీ ప్రపంచంలో సుదీర్ఘ కాలంగా అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆపిల్‌ను వెనక్కి నెట్టి, సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా అవతరించింది. క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలలో కనబరుస్తున్న అసాధారణ వృద్ధి మైక్రోసాఫ్ట్‌కు ఈ ఘనతను సాధించిపెట్టింది.శుక్రవారం నాడు అమెరికా స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి మైక్రోసాఫ్ట్ మార్కెట్ క్యాపిటలైజేషన్ (మార్కెట్ విలువ) 3.235 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇదే సమయంలో, ఐఫోన్ తయారీదారు ఆపిల్ మార్కెట్ విలువ 3.07 ట్రిలియన్ డాలర్ల వద్ద ముగిసింది. దీంతో టెక్ ప్రపంచంలో మైక్రోసాఫ్ట్ అగ్రపీఠాన్ని కైవసం చేసుకుంది. ఈ జాబితాలో ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఎన్విడియా 2.76 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో మూడో స్థానంలో నిలిచినట్లు 'ది ఇన్ఫర్మేషన్' న్యూస్‌లెటర్ నివేదించింది.గత గురువారం విడుదలైన మార్చి త్రైమాసిక ఆర్థిక ఫలితాలు విశ్లేషకుల అంచనాలను మించిపోవడంతో మైక్రోసాఫ్ట్ షేర్లు భారీగా పెరిగాయి. తమ క్లౌడ్ సేవలు, ఏఐ ఉత్పత్తులకు డిమాండ్ స్థిరంగా కొనసాగుతోందని కంపెనీ సీఈఓ పెట్టుబడిదారుల సమావేశంలో హైలైట్ చేశారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్‌పై మైక్రోసాఫ్ట్ వ్యూహాత్మకంగా దృష్టి సారించడంపై పెట్టుబడిదారులలో విశ్వాసం పెరుగుతోందని ఈ ఏడాది కంపెనీ షేర్ల పనితీరు సూచిస్తోంది. 2015 అక్టోబర్‌లో కూడా అజూర్ క్లౌడ్ వ్యాపారం ఆదాయం రెట్టింపు కావడంతో మైక్రోసాఫ్ట్ షేర్లు 10 శాతం పెరిగిన విషయాన్ని ఇన్వెస్టోపీడియా గుర్తుచేసింది.మరోవైపు, ఆపిల్ కూడా తొలి త్రైమాసికంలో ఐఫోన్ అమ్మకాల జోరుతో అంచనాలను మించిన ఫలితాలను ప్రకటించింది. అయినప్పటికీ, వాణిజ్య సుంకాల (టారిఫ్‌లు) రూపంలో కంపెనీ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆపిల్ తన సప్లై చెయిన్ లో దిగుమతి చేసుకున్న భాగాలపై ఎక్కువగా ఆధారపడటమే ఇందుకు కారణం. ఈ సుంకాల ప్రభావం కారణంగా, ఈ ఏడాది ప్రారంభం నుంచి ఆపిల్ షేర్ ధర సుమారు 18 శాతం క్షీణించింది. ఇది ప్రధాన టెక్నాలజీ కంపెనీలలో అతిపెద్ద క్షీణతలలో ఒకటి కావడం గమనార్హం. ప్రస్తుత పరిస్థితులు మారకపోతే, ఈ త్రైమాసికంలో సుంకాల కారణంగా అదనంగా 900 మిలియన్ డాలర్ల భారం పడవచ్చని యాపిల్ సీఈఓ టిమ్ కుక్ సూచించారు.డౌ జోన్స్ మార్కెట్ డేటా ప్రకారం, ఈ సంవత్సరం ప్రారంభంలో ఏ కంపెనీ మార్కెట్ విలువలోనైనా ఆపిల్ క్షీణతే అతిపెద్దది. టెస్లా కూడా ఈ ఏడాది భారీగా (29%) షేర్ల పతనాన్ని చవిచూసింది. మొత్తంగా, క్లౌడ్, ఏఐ రంగాల్లో మైక్రోసాఫ్ట్ దూకుడు, మరోవైపు ఆపిల్ ఎదుర్కొంటున్న వాణిజ్య సవాళ్లు ఈ మార్కెట్ విలువ మార్పునకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.

# పహల్గాం దాడిపై ఎన్ఐఏ రిపోర్ట్

మొదటిపేజీ తరువాయి

జమ్ముకశ్మీర్‌లో ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) తన ప్రాథమిక నివేదికను అతి త్వరలోనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సమర్పించడానికి సన్నాహాలు చేస్తోందని అధికారులు తెలిపారు.దక్షిణ కశ్మీర్‌లోని అత్యంత సుందరమైన పర్యాటక ప్రదేశాల్లో ఒకటైన పహల్గాంను చూడడానికి వచ్చిన పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులు చేశారు. దీని వెనుక ఉన్నది పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అని భారత్ భావిస్తోంది. దీనికి పాకిస్థాన్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) పాక్ సైన్యం నుంచి పూర్తి మద్దతు ఉన్నట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు.ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్ సదానంద్ ప్రత్యక్ష పర్యవేక్షణలో 'పహల్గాం ఉగ్రదాడి నివేదిక' రూపొందించారు. దాదాపు 150 మంది సాక్షులు చెప్పిన సాక్ష్యాలు, దాడి జరిగిన రీతిని వివరించే త్రీడీ రీక్రియేషన్, ఘటనా స్థలంలో దొరికిన కాట్రిడ్జస్, బాలిస్టిక్ విశ్లేషణలు సహా పలు ఆధారాలతో ఈ నివేదిక రూపొందించినట్లు, దీనిని అతిత్వరలో కేంద్ర హోంమంత్రిత్వ శాఖను సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు.'ఇది సరిహద్దు అవతల నుంచి సమన్వయంతో, పక్కా ప్రణాళికతో, చాలా జాగ్రత్తగా చేసిన ఉగ్రదాడి. ఉగ్రవాదులు బేతాబ్? లోయలో ముందుగానే ఆయుధాలను మోహరించారు. ఆ ప్రాంతంలోని ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ (ఓజీడబ్ల్యూ) ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చారు. వారికి నిఘా సమాచారాన్ని కూడా అందించారు' అని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ సీనియర్ అధికారి తెలిపారు.

**ఆ ఉగ్రవాదులు ఇంకా కశ్మీర్‌లోనే ఉన్నారు!**

పహల్గాం దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో ఉన్న హ్యాండ్లర్స్ (నిర్వహకుల)తో సంప్రదింపులు కొనసాగించారు. అంతేకాదు ఇప్పటికీ వాళ్లు దక్షిణ కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాల్లో చురుగ్గా ఉన్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులకు సహకరిస్తున్న జాబితాను ఎన్ఐఏ రూపొంచింది. వారి నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేయడమే లక్ష్యంగా చట్టపరమైన, పరిపాలనా చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతోంది.ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్ ఈ వారం స్వయంగా బైసరన్‌కు వెళ్లారు. దర్యాప్తు పరోగతి గురించి స్వయంగా పర్యవేక్షించారు. ఎన్?ఏఐ బృందాలు ఫోరెన్సిక్ నిపుణుల సహాయంతో మరిన్ని సాక్ష్యాల కోసం ప్రయత్నిస్తోంది. అలాగే మరింత మంది సాక్ష్యుల నుంచి వివరాలను సేకరించేందుకు ప్రయత్నిస్తోంది.ఉగ్రదాడి జరిగిన విధానాన్ని , ఆ సంఘటనల క్రమాన్ని తెలుసుకునేందుకు ఎన్?ఐఏ




ప్రయత్నిస్తోంది. ఇందుకోసం ఉగ్రదాడి నుంచి బతికి బయటపడిన వ్యక్తుల వాఙ్మూలాలను సేకరించడానికి అదనపు బృందాలను పంపించింది. అలాగే స్థానికులు, కీలక ప్రత్యక్ష సాక్షులను, ఫొటోగ్రాఫర్?లను కూడా ఎన్ఐఏ ప్రశ్నిస్తోంది.

**దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు వీళ్లే!**

పహల్గాం ఉగ్రదాడులకు పాల్పడినట్లు భావిస్తున్న ముగ్గురు అనుమానితుల స్కెచ్?లను అధికారులు విడుదల చేశారు. వారిలో ఇద్దరు పాకిస్థానీయుల కాగా, ఒకరు భారత్?లోని అనంత్?నాగ్? జిల్లాకు చెందినవాడు. తల్హా భాయ్ (అలీ భాయ్?), హషీమ్ ముసా (ఆలియాస్ సులేమాన్?) పాక్?కు చెందినవారు కాగా, ఆదిల్ హుస్సేన్ థోకర్? స్థానిక ఉగ్రవాది. ఈ ముగ్గురికి లష్కరే తోయిబాతో అనుబంధం ఉంది.ఈ ఉగ్రదాడికి సంబంధించి ప్రశ్నించేందుకు కశ్మీర్? లోయలో దాదాపు 2000 మందికి పైగా వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అంతేకాదు ఈ ఉగ్రవాదుల ఆచూకీ తెలిపిన వారికి రూ.20 లక్షల రివార్డ్?ను పోలీసులు ప్రకటించారు.

## తెలంగాణలో 33 జిల్లాలకు గాను 32 జిల్లాల మీదుగా జాతీయ రహదారులు

మొదటిపేజీ తరువాయి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణం వేగవంతం చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.గత దశాబ్ద కాలంలో తెలంగాణలో జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2014 నాటికి తెలంగాణలో కేవలం 2,500 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం వాటి పొడవు 5,200 కిలోమీటర్లకు చేరుకుందని వెల్లడించారు. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకు గాను, 32 జిల్లాల మీదుగా ఇప్పుడు జాతీయ రహదారులు వెళుతున్నాయని తెలిపారు. రహదారుల అభివృద్ధి జరిగితేనే రాష్ట్రానికి పెట్టుబడులు



వస్తాయని, అనుసంధానం అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా వాజ్‌పేయి హయాంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వర్ణ చతుర్భుజి' పథకాన్ని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్ల రూపాయల ఖర్చు ఎందుకంటూ విమర్శించి, ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లలేదని ఆరోపించారు. ప్రస్తుత మోదీ ప్రభుత్వం రహదారుల అనుసంధానం కోసం అధిక నిధులు కేటాయిస్తోందని, పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రోడ్డు మార్గాలను నిర్మిస్తున్నామని అన్నారు.తెలంగాణలో రింగ్ రోడ్ల అభివృద్ధి పనులు కూడా జరుగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్-శ్రీశైలం మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని, అలాగే హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన వివరించారు.

# ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. అధికారం శాశ్వతం కాదని తామెల్లపుడు ఉద్యోగుల పక్షాన ప్రజల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తామన్నారు అలాగే ఉద్యోగులను, ప్రజలను కాపాడుకోవాదం తమ బాధ్యత అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటికీ తామ ప్రభుత్వం అదే పద్ధతి కొనసాగిస్తున్నామన్నారు గత పాలకులు చేసిన కొన్ని తప్పిదాలు కారణంగా ఆర్థిక వ్యవస్థ లోహభూఇష్టంగా తయారైందని దాన్ని సవరించే క్రమంలో సమస్యల పరిష్కారం పట్ల జాప్యం జరుగుతున్న మాట వాస్తవమేనని వివరిస్తూ వాటి పరిష్కారానికి నిరంతరంగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇంకా పెండింగ్ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కుల గణన కార్యక్రమం తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు దేశవ్యాప్తంగా కులగలను చేసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం చరిత్రలో మిగిలిపోయిందని, దీనిలో మీ పాత్ర మరువలేనిదని, వెళ్లకట్టలేనిదని పేర్కొన్నారు ఇందులో భాగంగా బీసీ కులాలకు నిక్కచ్చి రిజర్వేషన్ అమలు కోసం చేపట్టిన సర్వే సత్ఫలితాలను ఇచ్చిందని ఆ మేరకు రిజర్వేషన్ అమలు ఫలాలు వారికి అందేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తామంతా నిబద్ధతతో కృషి చేస్తున్నామని, అలాగే మిగిలిన కులాలకు సంబంధించి కూడా వాస్తవ లెక్కలు రాబట్టేందుకు అవసరమైన సర్వే ద్వారా పూర్తి లెక్కలు తేలాయాన్నారు. ఇందుకోసం నియమించిన ఉద్యోగులు వాస్తవాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారని వాటిని పరిశీలించిన మీదట ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా రాజకీయ పదవులు పొందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఉద్యోగులు అధైర్య పడి పక్కదారి పట్టి ఇబ్బందులకు గురి కావద్దని ప్రతి సమస్య ప్రభుత్వం నిశితంగా పరిశీలించి పరిష్కరించేందుకు ఉన్నత స్థాయి కమిటీలను వేస్తూ ముందుకు నడుస్తోందని దీనికి ఉద్యోగులంతా సహకరించాలని కోరారు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులుగా తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని ఆకాంక్షించారు.మీ సహకారాన్ని మీరు చేసిన త్యాగాన్ని మేము ఎన్నటికీ మరువలేమని మేము ఎల్లప్పుడూ కుటుంబ పెద్దలుగా మీ మేలు కోరే విధంగా బాధ్యత అధికంగా మసులుకుంటామని వివరిస్తూ ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు, మల్లెల రవీంద్రప్రసాద్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, సగుర్తి ప్రకాష్ రావు, ఎర్ర రమేష్, పర్వతపు శ్రీనివాస్, రవికుమార్, కె రుక్మారావు, ఎస్ లలిత కుమారి, ఎర్రమల శ్రీనివాస్, బుసా చంద్రశేఖర్, బిట్టా ప్రవీణ్ కుమార్, జంగం లక్ష్మణ్ రావు, వేమిశెట్టి కృష్ణారావు, బెజ్జంకి ఉపేంద్ర చారి, చెర్ల శ్రీనివాస్, ఎస్ కె సైదులు, కందుల విజయ్, దామల్ల వెంకటేశ్వర్లు, (సి ఎం), బందెల లలిత,కామల్ల రవితేజ, ఎన్ సందీప్, తదితరులు



పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 04 - 05 - 2025

# తెలంగాణ రాష్ట్రంలో తెలుగు భాషకు అవమానం



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో తెలుగు భాషకు అవమానం సమాలోచన సభ ను బాగ్లింగంపల్లి సుందర విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొ. జి. హరగోపాల్ గోరటి వెంకన్న ఎం.ఎల్.సి దేశపతి శ్రీనివాస్, ఎం.ఎల్.సి డాక్టర్ శ్రీ శ్రీరంగాచార్య 2 మోతుకూరు నరహరి డా. డి. చంద్రశేఖర్ రెడ్డి డా. నందిని సిధారెడ్డి అల్లం నారాయణ ప్రొ. పిల్లలమర్రి రాములు కె. శ్రీనివాస్ లు పాల్గొని మాట్లాడారు.తెలుగు భాషను కార్పొరేటు, ప్రైవేటు విద్యాసంస్థల ఇష్టారాజ్యానికి వదిలి వేశారు. తెలుగు భాషా రాష్ట్రాలలో తెలుగు తప్ప వేరే భాషలు చదువుకునే అవకాశం కోసం ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులతో, వారి తలిదండ్రులతో ధర్నాలు చేయిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా నూతన విద్యావిధానంలో మాతృభాషలకు ప్రాధాన్యత కల్పించామని చెబుతూనే మాతృభాషల కన్నా మూడో భాషగా హిందీ ప్రాధాన్యత కోసం రాష్ట్రాల మీద వత్తిడి పెడుతున్నది. ఈ క్రమంలో కామన్ పాఠశాలలు అనిపించిన ఊరుమ్మడి పాఠశాలల ఉనికి దెబ్బతిని అంతటా ప్రైవేట్ రంగం రాజ్యం చేస్తున్నది.ఇదివరలో సామాజిక జీవనరంగాలలో, రాజకీయాలలో, పరిపాలనరంగంలో పనిచేసే వాళ్ళు భాషా సాహిత్యాల ప్రాధాన్యతను ఒకింత గుర్తించి పని- చేసేవారు. విద్య లాభనష్టాల అంగడికి చేరే క్రమంలో లాభాలవేట తీవ్రమై మార్కులు నెపంగా ప్రైవేటు విద్యాసంస్థలు సంస్కృతాన్ని ముందుకు తెచ్చాయి. పరిమిత పాఠ్యాంశాలతో, నాలుగు శబ్దాలతో, అంతకు మించి వేయటానికి రాక 99 మార్కులు వేస్తుంటే వద్దని విద్యార్థులంటారా? తల్లిదండ్రులంటారా? తెలుగు ఉంటే ఎంత చస్తే ఎంత. ప్రైవేటు యాజమాన్యాలు కోట్ల సంపదకు యాజమాన్యాలవుతున్నాయి. విద్యలో అన్ని స్థాయిలలో తప్పనిసరిగా మాతృభాషను అమలు చేయవలసిన ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. ఈ విఫలతలో నుండే ఇంటర్మీడియట్ బోర్డువారు ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో కూడా సంస్కృతం ప్రవేశపెట్టే ప్రక్రియను ముందుకు తెచ్చారు. తెలుగు భాషాభిమానుల ప్రతిస్పందనతో వేరే వేరే మాటలు చెప్పినా ఇప్పటికీ ఆ ఉ త్తర్వును రద్దు చేస్తూ మరొక ఉత్తర్వు ఇవ్వలేదు. పైగా తాము బుద్ధిమంతులమే కానీ ఇతరులే వక్రీకరిస్తున్నారని మాట్లాడుతున్నారు. ఏర్పాటు చేశారు. తెలుగు సుసంపన్నత కోసం కళాశాలలు ఏర్పాటు చేశారు. ఇవి నిరంతరం అభివృద్ధి చెందవలసి వుండగా హైదరాబాదు రాజ్యంలో తెలుగు భాష ప్రాధాన్యతకోసం అనేక ఉద్యమాలు జరిగాయి. విజ్ఞులు పూనుకుని అనేక . రాజకీయార్థిక విధానాలలో వస్తూండిన మార్పులు తెలుగుభాషా వికాసాన్ని అడ్డగించాయి. ఆ సంస్థలు, కళాశాలలు దెబ్బతింటుంటే పట్టకుండా వున్నాయి. రాష్ట్ర బడ్జెట్ లక్షల కోట్లలోకి పెరిగినా ఆ సంస్థల రక్షణకు మెతుకు విదల్చని దుస్థితి తలెత్తింది. ఉన్నది కాపాడుకోలేకపోయిన మనం కొత్త ఊహలు కూడా చేయలేకపోయాం అని తెలిపారు.

# హైదరాబాద్ డిస్ట్రిక్ట్ చైర్మన్గా గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఎన్నికైనందున శుభాకాంక్షలు తెలియజేసిన భేరి రామచందర్ యాదవ్



**తెలంగాణ సేన న్యూస్ :** రెజ్లింగ్ క్రీడాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు.హైదరాబాద్ బషీర్ బాగ్ ఫతేమైదాన్ క్లబ్ లో గడ్డం శ్రీనివాస్ యాదవ్ ను అసోసియేషన్ నాయకులు అసోసియేషన్ చైర్మెన్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగాసన్మానించారు. అనంతరం గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగాల్లో రెజ్లింగ్ క్రీడాకారుల కోటాను నిషేదించారని... దానిని పునరుద్ధరించాలని కోరారు. రెజరర్లు శరీరకాంగ దృఢంగా ఉంటారని... పోలీస్ ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. అలాగే రెజరర్లు పోటీలలో పాల్గొనడం వల్ల చదువుల్లో వెనుకబడుతున్నారని... అటెండెన్స్ లేని కారణంగా వారిని ఎగ్జామ్స్ రాయించడానికి కూడా అనుమతించడం లేదని తెలిపారు. వారికి అటెండెన్స్ లో మినహాయింపు ఇవ్వాలని... అలాగే యువ రెజరర్లకు ఉన్నత చదువులు చదవడానికి తన వంతు సహకారం అందిస్తామని గడ్డం శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ గడ్డం శ్రీనివాస్ యాదవ్ చాలా మంచి నాయకత్వం లక్షణాలున్న మనిషి అన్నారు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్గా నియమాతులైనందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంచి పోరాటపటిమ గల వ్యక్తిని ఎన్నుకున్నారని ఆయన రెజ్లింగ్ క్రీడాకారుల పట్ల అంకితభావంతో పనిచేసి వారికి తగిన విధంగా కృషి చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సహించాలి కుస్తీ పోటీ ఆసక్తి గల యువతి యువకులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి వారికి కోచింగ్ సమయంలో దాదాపు నెలకు వేలు ఖర్చు వస్తుంది ప్రభుత్వం పూర్తిగా మద్దతు తెలిపాలి. కుస్తీ పోటీ క్రీడాకారులకు ప్రభుత్వం విద్యా ఉద్యోగ లో అవకాశాలు కల్పించాలి అని అన్నారు.జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి లెవెల్లో ఈ క్రీడాన్ని ప్రభుత్వాలు ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి సంతోష్ యాదవ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శైలేంద్ర సింగ్, వైస్ ప్రెసిడెంట్ కిరణ్ యాదవ్,వైస్ చైర్మన్ షేక్ సలాం బిన్ అబ్దుల్లా, జనరల్ సెక్రటరీ నజీర్ కుల్లాకి, ట్రెజరర్ ఖాలెద్ బామస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ్మద్ అస్లాం జాయింట్ సెక్రటరీ లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసుల తిరుగుబాటు తప్పదా..!!?

**ఆపరేషన్ కగార్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న అడవి బిడ్డలకు మద్దతుగా పౌర,ప్రజాస్వామ్య సంఘాలు**

**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**

**9848559863**



**నిర్మల్:మే 03:తెలంగాణ సేన న్యూస్ :** ఆపరేషన్ కగార్ పేరట ఆదివాసులపై తీవ్రమైన ఒత్తిడి తెస్తూ అడవి నుండి వెళ్ళగొట్టే ప్రయత్నం జరుగుతుందని పౌర హక్కుల సంఘాలు, ప్రజాస్వామ్య సంఘాలు ఆదివాసి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత చర్చలు జరిపి, ఆపరేషన్ కగార్ నరమేధాన్ని వెంటనే నిలిపివేయాలని నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలని దేశవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం పై పౌర సంఘాలు, ప్రజా సంఘాలు స్థానిక మంత్రులు కూడా ఒత్తిడి తేవడం జరిగింది. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో కర్రెగుట్ట ప్రాంతంలో జరుగుతున్న ఆపరేషన్ కగార్ నిలిపివేసి, అడవిని నమ్ముకొని బతుకుతున్న ఆదివాసులపై మానసికంగా ,శారీరకంగా ఒత్తిడి చేస్తూ అడవి నుండి వెళ్లగొట్టి వనరుల దోపిడి చేసేందుకు ప్రయత్నం జరిగే కుట్రను విరమించుకోవాలని,అడవి తల్లిని నమ్ముకొని బతికే ఆదివాసులపై మరణ హోమం సృష్టిస్తూ, ఆదివాసుల మీద యుద్ధం ప్రకటించడం అంటే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత దారుణానికి ఒడికట్టిందో తెలుస్తుంది. మావోయిస్టుల లక్ష్యంగా పచ్చని అడవులలో మిలిటరీ దాడులకు నేలరాలిన ఎండిన ఆకుల సాక్షిగా పాతికవేల మంది బలగాల బూట్ల చెప్పులతో అడవి తల్లి బిడ్డలు తల్లడిల్లుతున్నారని చెప్పాలి. దేశ పౌరులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాల్సిందే, ప్రజాస్వామ్య దేశంలో శాంతి చర్చలతోనే దేశ అభివృద్ధి ముందుకు వెళుతుందని, ఇప్పటికే శాంతి చర్చల కోసం పౌర సంఘాలు, ప్రజాసంఘాలు ఆదివాసి సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్న కేంద్రంతొలగకపోవడం పట్ల ఇప్పటికే దేశవ్యాప్తంగా ఆదివాసులు ఆందోళనకు సిద్ధమవుతున్న వేళ సమస్యలను మరింత క్లిష్టంగా చేసుకోకూడదని పలువురు పౌర హక్కుల,ప్రజా సంఘాల నాయకులు అంటున్నారు. దట్టమైన అడవులలో ,గుట్టలలో నివాస ముంటున్న ఆదివాసులు కూడా తిరగబడే ప్రయత్నం కూడా లేకపోలేదు. ఇప్పటికైనా అడవి నమ్ముకున్నా వారిని రక్షించాలంటే ఆపరేషన్ కగార్ నరమేధాన్ని వెంటనే వెంటనే నిలిపి వేయాల్సిన అవసరం ఉంది. శత్రువు దేశాలు మనపై దాడులు చేస్తూ అమాయక పౌరులు మట్టు పెడుతూ మరణ హోమం సృష్టిస్తుంటే, వాటిపై యుద్ధం చెయ్యాల్సింది పోయి, మన పౌరుల పై ఎన్కౌంటర్లు చేయడం, తుపాకీ తుటలతో రక్తాన్ని పీల్చుకున్నాం.. ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. దండకారణ్యం మీద 25 వేల మంది భద్రత బలగాలను పంపడం అవసరమా..? అని ప్రశ్నిస్తున్నారు. అడవిలో ఉన్న గుడేలలో నివాసాలలోఆదివాసి మహిళలపై లైంగిక దాడులు పాల్పడుతూ మహిళలను చిత్రహింస కు గురిచేస్తున్న సందర్భాలు లేకపోలేదు. ఆదివాసి భూభాగంలోని వనరులను విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టేందుకు ఆదివాసుల ఆవాస నివాస ప్రాంతంలోకి మిలిటరీ, సిఆర్పిఎఫ్ కోబ్రా బ్లాక్ కమెండోలు ,బలగాలను రంగంలోకి దిగింది. ఆదివాసుల స్వేచ్ఛకు భంగం వాటిల్లే విధంగా ఇష్ట రాజ్యాంగా ఆదివాసులపై ఊచకోత కోస్తుందని, పౌర హక్కులను కాలరాస్తూ, ఆదివాసులను అంతం చేసే కుట్ర జరుగుతుందని చెప్పాలి. కార్పొరేట్ శక్తుల కోసం షెడ్యూల్ ఏరియా, ఏజెన్సీ ప్రాంతం దట్టమైన అడవులలో రాష్ట్రపతి అనుమతి లేకుండా ఆపరేషన్ కగార్ చేపట్టి, ఎవరు మెప్పు కోసమో కేంద్రం సమాధానం చెప్పాల్సిందే. హింసను ఎవరు కూడా సహించేది లేదు శాంతియుతంగా చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం కోసం తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఆపరేషన్ కగార్ ను ఇప్పటికే ప్రజాసంఘాలు, పౌర సంఘాలు వామపక్షనేతలు ఖండిస్తూనే ఉన్నారు. ప్రజాస్వామ్య దేశంలో పౌరులు స్వతంత్రంగా బతికే స్వేచ్ఛ ఉందని. దేశానికి వ్యతిరేకంగా వ్యవహరించే వారిని ఉపేక్షించరాదు. అలాంటి వ్యక్తులను శిక్షించాల్సిందే. అడవి నమ్ముకొని బతుకుతున్న ఆదివాసులను నిర్బంధించి, హత్యలు మానభంగాలు, ఎన్నో ఆదివాసి మహిళలను మానసికంగా చిత్రహింసలకు గురి చేస్తున్న సందర్భాలు. దేశం పౌరులను చంపడం ఎంతవరకు సమంజసం అని పలువురు వామపక్ష నేతలు ప్రశ్నించిన సందర్భం లేకపోలేదు. ఇలాంటి సందర్భం వచ్చినప్పుడు శాంతి చర్చలే శ్రీరామరక్షగా భావిస్తున్నారు. ఇప్పటికైనా కార్పోటు శక్తులకు తలగకుండా దేశ భవిష్యత్తు కోసం, కేంద్ర రాష్ట్రాలు ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఆదివాసుల ఆందోళనకు పూర్తిస్థాయిలో పౌర సంఘాలు ప్రజా సంఘాలు వామపక్ష నేతలు మద్దతు పలుకుతున్నాయి. రాజ్యాంగాన్ని తొక్కి పెడుతూ ప్రజాస్వామ్యక దేశాన్ని నిరంకుశంగా మార్చే కుట్ర మోడీ సర్కారు పూనుకున్నదని, ఇప్పటికైనా ఆపరేషన్ కగార్ నరమేధాన్ని వెంటనే నిలిపివేయాలని, అధికారం ఎన్నటికీ శాశ్వతం కాదని, ప్రజాస్వామ్యం శాశ్వతమని, ఇరుపాక్షాలు కాల్పుల విరమణ ప్రకటించి, శాంతి చర్చలు జరపాల్సిన అవసరం. ఆదివాసి సమాజాన్ని వారి సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాల్సిన అవసరం, అడవి ప్రాంతంలో ఆదివాసులను మంచివేసే కుట్ర నిర్మించుకోవాలి, శాంతి చర్చలు వెంటనే జరపాలని దేశవ్యాప్తంగా పౌర సమాజం కూడా వారికి మద్దతు పలుకుతుంది. ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని, అడవి బిడ్డల రక్షణకై ఇప్పటికే పౌర సమాజం ముక్తకంఠంగా ఖండిస్తుంది. శాంతియు తంగా చర్చల కోసం కేంద్రాల రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఆ దిశగా అడుగులు వేయాలని కోరుకుందాం.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో జరిగిన అవినీతి పై పూర్తి గా న్యాయవిచరణ జరపాలి

**ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేని బద్నామ్ చేస్తే తాటతీస్తాం**

**వారి వెనక ఎంత పెద్ద వాళ్ళు ఉన్న వదిలేది లేదు,దోషులను కఠినంగా శిక్షించాలి**

**కొంతమంది జర్నలిస్టు ముసుగులో డబుల్ బెడ్రూంలో భారీగా వసూళ్లు**

**నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తాం**



**మహబూబాబాద్ జిల్లా తెలంగాణ సేన మే 03 :** చిన్నగూడూరు మండల కేంద్రంలో దాశరథి సెంటర్లో కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ఇండ్లు విషయంపై విలేకరుల సమావేశం శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బత్యం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని నాగేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయం లో చిన్నగూడూరు మండలనికి చెందిన కొంతమంది జర్నలిస్ట్ ముసుగులో నిరుపేదల నుండి భారీగా సుమారు 20 లక్షల రూపాయలు వసూలు చేశారని ప్రజలు చర్చించుకుంటారు. అది వాస్తవ అవాస్తవ డబ్బులు తీసుకునే క్రమంలో వీడియోలు ఉన్నాయ్ ఆ వీడియోలు కూడా బయట పెట్టాలి . ఆ విషయం పూర్తిగా న్యాయ విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలి, వారి వెనక ఎంత పెద్దవాళ్ళు ఉన్నా వాళ్లని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. పార్టీ పేరు చెప్పి భారీగా డబ్బులు వసూలు చేసి ఇటు పార్టీని,అటు ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేని బద్నాము చేస్తున్నరు. మా ఎమ్మెల్యే విప్ డాక్టర్ రామచంద్రనాయక్ నియోజకవర్గ అభివృద్ధి చేయడమే వారి లక్ష్యం అవినీతిని అంతం చేయడమే వారి కోరిక అంత మంచిలి ఎమ్మెల్యేని బద్నాము చేయాలని చూస్తే ఒక్కొక్కడి తాట తీస్తాం. మచ్చలేని మా నాయకుడు. ఖబర్దార్ మండల కేంద్రం అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకుండేది లేదు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు విషయంలో తప్పు చేసినవారిని ఎవరిని వదల పెట్టాం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని వసుళ్ళకు పాల్పడితే ఎవరైనా అడుగుతే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వాలని వారు తెలిపారు. నిరుపేదలకు ఇంద్రమ్మ ఇండ్లు ఇస్తాం.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆవుల బిక్షపతి, గంగరబోయిన శ్రీనివాస్, గాడిపల్లి, అనిల్ కొత్త శేఖర్, జహంగీర్ ఫాష, దాసరి శ్రీనివాస్,కంచనపల్లి వెంకన్న, గంగాధర్ ఉప్పలయ్య, రఫీ, గుండ్ల నిరంజన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంతుల వెలుగుల్లో
# రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయం

**గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవం**



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం 3 వ రోజుకు చేరుకుంది,ఈ సందర్భంగా పురోహితులు నందబాల శర్మ మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన దేవాలయం నిర్మించి రేణుకా ఎల్లమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవం వైభవంగా కొనసాగుతుందని ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని అమ్మవారి కృప కటాక్షలకు పాత్రులు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సన్మానించిన భేరి రామచందర్ యాదవ్



**శేర్లింగంపల్లి, తెలంగాణ సేన న్యూస్ :** శ్రీ బేరీ వెంకటమ్మ వెంకటయ్య యాదవ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ భేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో నేతాజీ నగర్ కాలనీలో 10వ తరగతిలో ఉత్తీర్ణత మరియు మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి అని అన్నారు. బాగా చదువుకొని ఐఎఎస్ ఐపీఎస్ నుంచి ఉన్నత పదవులు సాధించాలని ఆపై ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. శ్రీ భేరి వెంకటమ్మ వెంకటయ్య యాదవ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు స్టడీ మెటీరియల్స్ ప్రతి ఏటా అందించడం జరుగుతుంది. విద్యార్థులు అన్ని రంగాల్లో విజయం సాధించాలని దానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ వారు మాట్లాడుతూ శ్రీ భేరి రామచందర్ యాదవ్ గారు తమ అమ్మ.

# శాలిగౌరారం ల్ ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**శాలిగౌరారం మే 3.తెలంగాణ సేన :** శాలిగౌరారం లోని విజ్ఞాన జ్యోతి హైస్కూల్ 2008-09 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు శనివారం స్థానిక ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ను ఘనంగా జరుపుకున్నారు. స్కూల్ నుంచి విడిపోయి 16 సంవత్సరాల తరువాత ఒకరినొకరు ఒకే వేదిక మీద కలుసు కోవడం తో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరి నొకరు ఆప్యాయత గా పలకరించుకొని తమ మనోభావాలు పంచుకున్నారు.పాఠశాల లో చదువుకున్న రోజులను జ్ఞప్తికి తెచ్చుకున్న మైమరచి పోయారు. అనంతరం తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమం లో అప్పటి హెచ్ ఎం, కరస్పాడెంట్ బుడిగె శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పడాల అంతయ్య, కొడవటికంటి సుబ్రహ్మణ్యం శర్మ, రావుల వీరయ్య, అబ్దుల్ సలాం, చెవుగోని సత్యనారాయణ,బెల్లంకొండ స్వామి, భూపతి సైదులు,వేముల సోమయ్య, మద్ది అరుణ, రజిత, డెంకల వెంకటమ్మ, పూర్వ విద్యార్థులు రావుల శంకర్, అదే నాగరాజు, అనుముల నాగరాజు,పాక మహేష్, బండారు మహేష్, నూతి నాగరాజు,చరణ్ తేజ, భాషబోయిన శంకర్,గౌర బీరప్ప, తాండారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమాయక పేద ప్రజలను ముంచుతున్న నవచేతన మైక్రో ఫైనాన్స్ కంపెనీ





**భైంసా:మే 03:తెలంగాణ సేన న్యూస్ :** భైంసా డివిజన్ లో ఈ యొక్క నవచేతన అనే మైక్రోఫైనాన్స్ సెప్టెంబర్ లో స్టార్ట్ అవ్వడం జరిగింది. కావున లోన్లు ఇస్తాం మేము అని మాయ మాటలు చెప్పి అమాయక పేద ప్రజలను కనీసం 50,000 నుంచి ?1,00,000 వరకు ఇస్తామని చెప్పి పేద ప్రజలను మోసం చేస్తున్న నవచేతన మైక్రో ఫైనాన్స్ అలాగే జనాలు కూడా హౌసింగ్ లోన్స్ తీసుకున్నాము అని కొన్నిచోట్ల చెప్పడం జరిగింది. అయినా కూడా మేము తీసుకోము అని చెప్పగా కూడా లేదు మీరు ఖచ్చితంగా తీసుకోవాలి అలాగే కచ్చితంగా ఎస్బిఐ అకౌంట్ తప్పనిసరిగా తీసుకోవాలి అని మరి ఓ పిచ్చి అనేక చాలా గ్రామాల్లో మహిళలకు వెళ్లి మహిళలతోటి ఎస్బిఐ అకౌంట్ తరపున మేము ఇస్తున్నాము దానితో అనుసంధానం ఉంది అని చెప్పేసి అలాగే ఎస్బిఐ అకౌంట్ తో పాటు రెండు చెక్ బుక్ పేపర్ కూడా దానితో పెడితే మేము సివిల్ స్కోర్ చూసి ఇస్తాము కొందరు 2000 పెట్టి ఎస్బిఐ బ్యాంక్ అకౌంట్ కూడా తీసుకున్నారు పేద ప్రజల డబ్బులతోనే ఎస్బిఐ అకౌంట్ ఉంటేనే ఇస్తాము లోన్ వస్తుందని అని స్వయంగా పేద ప్రజలకు ఇలా అనేక మాయా మాటలు చెప్పి పేద ప్రజలను ముంచుతున్న నవచేతన మైక్రో ఫైనాన్స్.

# మొక్కలు నాటిన జయన్ గ్రూప్ అఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ కల్లెపు నవీన్ రావు



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా హరితసేన ఇంచార్జ్ చెప్యాల రాజేశ్వర్ రావ్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గం లోని అంగడి కిష్టాపూర్ గ్రామంలోని దుర్గా మాత దేవస్థానం పరిధిలో శనివారం ప్రముఖ వ్యాపారవేత్త కల్లెపు నవీన్ రావు పుట్టినరోజు సందర్భంగా మొక్కను నాటి దుర్గ మాత దేవాలయ నిర్మాణం పనుల కోసం 75 వేల రూపాయల చెక్కును అందజేశారు ఈ సందర్భంగా నవీన్ రావు మాట్లాడుతూ మా గోదాముల హామలీలతో కలిసి మొక్కను నాటి పుట్టినరోజు సంబరాలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు,అలాగే మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని అందరికి చెప్పడం జరిగింది. వేడుక ఏదైనా మొక్కను నాటే సంస్కృతి నేటి యువతరం అలవారుచుకోవాలి అన్నారు. మంచి ఆక్సీజన్ కావాలాన్న, ప్రకృతి ని కాపాడుకోవాలాన్న మొక్కలు నాటాలని కోరారు. ఇంతటి మంచి కార్యక్రమం లో అవకాశం కల్పించిన జోగినపల్లి సంతోష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, గజ్వేల్ నియోజకవర్గ హరితసేన ఇంచార్జ్ అనిల్ మొగిలి,గ్రామ మాజీ సర్పంచ్ రాములు గౌడ్, విష్ణు, పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన మద్ది నరేందర్



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ బి ఆర్ ఎస్ నాయకుడు మద్ది నరేందర్ శనివారం మాజీ మంత్రి హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు, ఈ సందర్భంగా మద్ది నరేందర్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా మా అభిమాన నాయకుడు మాజీ మంత్రి హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగిందని నన్ను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకు న్నారని, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారని అన్నారు.

# అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 16 తుది గడువు

**జిల్లా విద్యాధికారి పి. రామారావు**

**నిర్మల్ :మే 03:తెలంగాణ సేన న్యూస్ :** స్టాఫ్ రిపోర్టర్ విజయ్ కుమార్ పదోతరగతి పరీక్షలో తప్పిన విద్యార్థులకు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయని,. విద్యార్థులు మే నెల 16 తేదీలోపు పరీక్ష రుసుం చెల్లించాలని జిల్లా విద్యాధికారి పి. రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. రుసుములను ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులకు చెల్లించాలి. రూ.50 ఆలస్య రుసుంతో సబ్జెక్టు పరీక్ష జరిగే ముందు రెండు రోజుల వరకు చెల్లించవచ్చు. మార్కుల పునఃలెక్కింపునకు ఒక్కో సబ్జెక్టుకు రూ.500 చొప్పున బ్యాంకు చలానా తీసి.. ఫారమ్ పూర్తి చేసి దాన్ని మే నెల 15వ తేదీలోపు హైదరాబాద్లోని ప్రభుత్వ పరీక్షల విభాగానికి పోస్టు ద్వారా నేరుగా పంపాల్సి ఉంటుంది. పునఃపరిశీలన, జవాబు పత్రాల నకలు కోసం ఒక్కో సబ్జెక్టుకు రూ.1000 చెల్లించాలి. పూర్తిచేసిన దరఖాస్తులను ప్రధానోపాధ్యాయులతో ధ్రువీకరించి జిల్లా డీఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో సమర్పించాలని. అందుకు మే 15వ తేదీ తుది గడువని ఆయన తెలిపారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 04 - 05 - 2025

## తిరుమలాపూర్ లో పెద్దమ్మతల్లి వార్షికోత్సవ మహోత్సవం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా శనివారం పెద్దమ్మతల్లి - పెద్దిరాజు కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు, గ్రామదేవతలకు పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని గ్రామదేవతలకు పూజలు నిర్వహించి, పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగిందని, గ్రామస్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని గ్రామం సుభిక్షంగా ఉండాలని, సమయానికి వర్షాలు కురిసి పండిన పంటలకు గిట్టుబాటు ధర రావాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామదేవతలని వేడుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శస్తుల్లా రాజేశ్వర్ శర్మ , ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శివంది లక్మి నారాయణ లలిత దంపతులు, ఉపాధ్యక్షుడు గడ్డం స్వామి, కార్యదర్శి గడ్డం లక్ష్మీ నారాయణ, కోశాధికారి కొండెయ్యాళ్ల భిక్షపతి, డైరెక్టర్ లు కొండెయ్యాళ్ల వజ్రమ్మ, గడ్డం స్వామి, గడ్డమీది కుమార్, గడ్డమీదు స్వామీ, చుట్టాకుల శ్రీను, తిరుమలా పూర్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు.., సెక్షన్ 144/ 163 అమలు



**జోగులాంబ గద్వాల తొలివార్త ప్రతినిధి 3 మే :** అభ్యర్థులు అడ్మిట్ కార్డులో పొందుపరిచిన నియమ నిబంధనలను తప్పక పాటించాలిపోలీసు అధికారులతో నీట్ పరీక్ష బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన -జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్. గారు.రేపు అనగా 4వ తేదీ ఆదివారం జరగనున్న నీట్ (యూ.జి) పరీక్ష దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కేంద్రం లో ఉన్న పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు తెలిపారు. నీట్ (యూ.జి) పరీక్ష నిర్వహణ , బందోబస్తు ఏర్పాట్ల పై ఈ రోజు జిల్లా ఎస్పీ గారు తన ఛాంబర్ లో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్ష కేంద్రంలోనికి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రం లో పరీక్షలు జరిగే బాలికల ఉన్నత పాఠశాల (ఓల్డ్ బస్ స్టాండ్) బాలుర ఉన్నత పాఠశాల ( పారాడైస్ ఫంక్షన్ హాల్) మరియు ప్రభుత్వా జూనియర్ కళాశాల (కోట/%పీూాణ% డిగ్రీ కళాశాల) లో 1,029 మంది అభ్యర్థులు హాజరుకానున్నారనీ , ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్, /(144) సెక్షన్ అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడానికి వీలులేదని, 100 మీటర్స్ వపల ఉన్న అన్నీ జిరాక్స్ షాప్ మూసివేయాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకొని వెళ్లరాదన్నారు. అన్నీ పరీక్ష కేంద్రాలు సిసి కెమెరాల పర్యాయవేక్షణలో ఉంటాయన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని, కేంద్రాల దగ్గర పటిష్ట బందోబస్తు నిర్వహించడం తో పాటు పకడ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు.

**అభ్యర్థులకు సూచనలు:**

అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, 2- పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, 1- పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు.అభ్యర్థులు, ఇన్విజిలేటర్ల యొక్క ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతిం చకూడదని తెలియజేశారు.షూస్, సాక్స్, బెల్ట్, బంగారు,వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని సూచించారు.ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్సురెంట్/ పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.అడ్మిట్ కార్డ్ నందున్న సూచనలు పాటిస్తూ.. పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని జిల్లా ఎస్పీ గారు అభ్యర్థులు సూచనలు చేశారు.ఈ సమీక్షలో డి . ఎస్పి శ్రీ వై.మొగిలయ్య, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, ఆర్ . ఐ వెంకటేశ్, గద్వాల్ టౌన్, మల్దకల్, ధరూర్ ఎస్సై లు తదితరులు ఉన్నారు.

# నూతన సబ్ స్టేషన్ లకు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క





**కొత్తగూడ గంగారం తెలంగాణ సేన :** ములుగు అసెంబ్లీ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాల్లోని తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ రెండు కోట్ల రూపాయలతో 33/11 కె వి విద్యుత్ ఉప కేంద్రం బత్తుల పల్లి మరియు గంగారం మండలంలోని కోమట్ల గూడెంలో తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిన సంస్థ రెండు కోట్ల రూపాయలతో 33/11 కె.వి విద్యుత్ కేంద్రం శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క..ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నో వోల్టేజ్ తీర్చడానికి అదనపు సబ్ స్టేషన్ మంజూరు నేడు కొత్తగూడ మండల%శీ% లోని బత్తులపల్లి , కోమట్ల గూడెం 33/11 కేవీ విద్యుత్ తో పాటు కామారం, , మొండ్రాయి గూడెం లో అతి త్వరలో నూతన సబ్ స్టేషన్ మంజూరు చేస్తామని అన్నారు.ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలోని ఉన్న నాలుగు సబ్ స్టేషన్ లు 1, కొత్తగూడ, 2, పెగడపల్లి, 3, సాధిరెడ్డి పల్లి, 4 గంగారంతో పాటు నూతనంగా నిర్మితమవుతున్న నాలుగు సబ్ స్టేషన్ లకు 133/33 సబ్ స్టేషన్లు 70 కోట్లతో మడగూడ ప్రాంతంలో 133 మంజూరు కాగా టెండర్ దశలో ఉంది.రానున్న రోజుల్లో ఏజెన్సీ ప్రాంతంలో అన్ని గ్రామాల్లో వ్యవసాయ రంగంతో పాటు గృహ నిర్మాణాల్లో కూడా నాన్న విద్యుత్తు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్ మహబూబాబాద్ జిల్లా ఎస్ ఈ జనగాం నరేష్ డి ఈ డి విజయ్ డి ఈ కన్స్ట్రక్షన్ సునీత దేవి ఏ డి ఈ కన్స్ట్రక్షన్ ఐలయ్య. ఏడిఈ కవిత ఏఈ సురేష్. ఏ ఈ రమణ ఏఈ శ్రీధర్ రెడ్డి ఏ డి ఈ సివిల్ ప్రణయ్. మరియు సిబ్బంది.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, సుంకరబోయిన మొగిలి బ్లాక్ కమిటీ అధ్యక్షులు. కందిమల్ల మధుసూదన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి భానోత్ విజయ రూప్సింగ్ మాజీ ఎంపీపీ.పులస పుష్పలత శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి. లావణ్య వెంకన్న జిల్లా నాయకులు, కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ.కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇరప రాజేశ్వర్, బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్.మల్లెల రణధీర్ మాజీ సర్పచ్.వల్లపు రంజిత్, బోయినేని ప్రశాంత్ రెడ్డి, కె ఉపేంద్ర చారి, చెన్నూరీ మహేందర్ రాజం సాంబయ్య గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు సువర్ణపాక సరోజన మాజీ ఎంపీపీ. ఈసం రమ మాజీ జెడ్పిటిసి. మరియు గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేటు స్కూల్స్ వామ్మో.. ఫీజులు!




**ముధోల్:మే 03:తెలంగాణ సేన న్యూస్ :** ప్రయివేట్ స్కూళ్లలో ఇష్టానుసారంగా వసూలుయాజమాన్యాలు అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తు న్నాయి. ప్రతిఏటా ఇష్టారీతిన ఫీజులను పెంచుకుంటూ పోతు న్నాయి. లక్షల్లో జీతాలు ఉన్న ఉద్యోగులు సైతం పిల్లల ఫీజులకే తమ ఆదాయం మొత్తం వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. మరి పేదల పరిస్థితి దారుణంగా ఉంటుంది పిల్లల భవిష్యత్ బాగుండాలనే తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకొని స్కూల్ యాజమాన్యాలు ఇష్టారీతిన వ్యవహరి స్తున్నాయి. ఐదేళ్లలోనే ఫీజు రెట్టింపు అవుతోంది. ఏ ఉద్యోగి వేతనం కూడా ఐదేళ్లలో రెట్టింపు కాదు. కానీ, స్కూల్ ఫీజులు మాత్రం రెట్టింపు కావడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్కూల్స్ ప్రారంభ సమయంలో హడావుడి చేయడం ప్రైవేటు విద్యాశాఖలు అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తిసుకుంటామని ఎన్ ఎస్ యు ఐ నిర్మల్ జిల్లా నాయకులు సుద్దుల గంగా ప్రసాద్ , వాగ్మేరే ప్రతీక్ , శశి కుమార్ హెచ్చరించారు.దీని పై ప్రభుత్వం కూడా కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఎన్ ఎస్ యు ఐ నుండి తల్లి తండ్రులకు విజ్ఞప్తి వచ్చే ఏడాది లో తమ పిల్లలని ప్రభుత్వా పాఠశాలలో చేర్పించాలని కోరుతున్నాము.

## కేంద్ర ప్రభుత్వం చతిష్ ఘడ్ రాష్ట్రంలోని కర్రెగుట్ట ప్రాంతంలో చేపడుతున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి సేవాలాల్ సేన



**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన :** నేడు మానుకోట జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజా కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్ ,అలాగే ముఖ్య అతిథులు సేవాలాల్ రైతుసేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్గఢ్ ప్రాంతంలోని కర్రెగుట్ట లో పారా మిలటరీ బలగాలను ఉపయోగించి నక్సలైట్లను ఖతం చేయాలనే ఉద్దేశంతోనే అక్కడున్నటువంటి అమాయక ఆదివాసి గిరిజనులను చంపుతా ఉన్నది దీన్ని వెంటనే నిలిపివేయాలని లేనిపక్షంలో ఈ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు అన్ని ప్రజా కుల సంఘాలను ,సబ్బండ వర్గాలను కలుపుకొని దీనిపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. చంపే హక్కు మీకు ఎవరిచ్చారని ఈ భూమి మీద ప్రతి ప్రాణికి జీవించే హక్కు ఉందని తండ్రి హోదాలో పాలించవలసినటువంటి కేంద్ర ప్రభుత్వం ఈ దేశంలోని బిడ్డల్ని అమాయక గిరిజన బిడ్డల్ని నక్సలిజం పేరుతోనే చంపుతా ఉంటే చూస్తూ ఊరుకోమని కేంద్ర ప్రభుత్వం కావాలని అడవి ప్రాంతంలో ఉన్నటువంటి కన్య సంపదను దోచుకోవాలనే కుట్రలో భాగంగానే అక్కడ ఉన్నటువంటి గిరిజనులను ఇక గారి పేరుతోనే చంపుతా ఉందని దీని వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడబోతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ నాయకులు సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి బాధావత్ రాంబాబు నాయక్, చిన్న గూడూరు మండల అధ్యక్షులు బాదావత్తు సురేష్ నాయక్, ధరావత్ బాలు నాయక్ ,బోడ రమేష్ నాయక్, సీతారాం నాయక్ ,మాల మహానాడు నాయకులు బెజ్జం ఐలయ్య గారు, యాదగిరి గారు, నవీన్ గారు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలను పరామర్శించిన మంత్రి సీతక్క.






**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని పోగుల్లపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గువ్వ ప్రేమేశ్వర్ మరియు ప్రమాదంలో గాయపడిన జూల కార్తీక్ ను వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణం భూమి పూజ చేసిన మంత్రి సీతక్క



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని సాదిరెడ్డిపల్లి లో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం కోసం భూమి పూజ, వాస్తు పూజ, తేదీ 3 మే 2025 శనివారం రోజున శుభ ముహూర్తాన ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి కార్యక్రమంలో పాల్గొని వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణ ల నడుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి మాజీ జెడ్పిటిసి పులుసం పుష్పలత శ్రీనివాస్ వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు. లావణ్య వెంకన్న జిల్లా నాయకులు భానోత్ విజయ రూప్సింగ్ మాజీ ఎంపీపీ.బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి.

## ప్రజ్ఞాపూర్ లో పుష్కల్ అగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ స్టోర్ ప్రారంభం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో జగదేవపూర్ వెళ్లే రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వారి పుష్కల్ ఆగ్రో టెక్ రిటైల్ స్టోర్ ను శనివారం కంపెనీస్ ఎండి హరీశ్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అతితక్కువ ధరలకు ఆర్గానిక్ మందులను అందుబాటులో ఉంచే విదంగా రిటైల్ స్టోర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. గత 30 సంవత్సరాలుగా పెస్టిసైడ్ రంగంలోముందుకు సాగుతూ రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో వారికి అందుబాటు ధరలకు ఆర్గానిక్ మందులు, పెస్ట్ సైడ్ సీడ్స్, విత్తనాలను అమ్మడం జరుగుతుందని అన్నారు. కంపెనీ నుండి డైరెక్ట్ గా డీలర్లు లేకుండా రైతులకు అందించడం జరుగుతుందన్నారు. కంపెనీ నుండి రిటైల్ స్టోర్ కి పెస్టి సీడ్స్ డైరెక్ట్ గా రావడం వలన అందరికంటే దాదాపు 25 శాతం ధరలు తక్కువ లభించే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మరియు పరిసర ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 7వ రిటైల్ స్టోర్ ని ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జే ఎల్ శర్మ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అకౌంట్స్ రమేష్,స్టోర్ హెడ్ అనూక్ బాబు, సురేష్, సురేందర్ ,కంపెనీ సిబ్బంది, స్టాఫ్, రైతులు పాల్గొన్నారు.

# అది ఎవరు నిద్రాదేవి




'పండుగ అని కూడా లేదు. ఎప్పుడూ నట్టింట్లో నిద్రపోవడమేనా?' మిట్ట మధ్యాహ్నం సోఫాలో పడుకున్న నిశితతో కోపంగా అన్నాడు మిథేశ్. 'నిద్రాదేవి రమ్మన్నప్పుడు రాదు. వచ్చినప్పుడే పడుకోవాలి' అని కసిరింది నిశిత. 'ఈ మధ్య నీ వ్యవహారం ఏమీ బాలేదు' కరుగ్గా అన్నాడు మిథేశ్. 'నేనేం చేశా?' విసుగ్గా అంది నిశిత. 'సాయంత్రం మీ అమ్మవాళ్ల ఇంటికి వెళ్లి.. అక్కడే దీనిపై మాట్లాడదాం' అంటూ రూమ్‌లోకి వెళ్లి డోర్ వేసుకొన్నాడు మిథేశ్. గంట గడిచింది మిథేశ్ గదిలోంచి వణుకుతూ బయటికి వచ్చిన వంట మనిషి రాము మెట్లు దిగుతూ.. 'అమ్మగారూ.. మన మిథేశ్ బాబును ఎవరో చంపేశారు' అంటూ కేకేశాడు. దీంతో మిగతా ఇద్దరు పనివాళ్లు పరుగెత్తుకొచ్చారు. రాము అరుపులకు వెంటనే నిద్ర మేల్కొన్న నిశిత.. గదిలోకి పరిగెత్తింది. రక్తపు మడుగులో మిథేశ్ పడి ఉన్నాడు. అది చూసి హతాశురాలైంది నిశిత. అరగంటలో క్రైమ్ స్పాట్‌కు రుద్ర అండ్ టీమ్ చేరుకున్నారు. ఏం జరిగిందంటూ అందర్నీ ప్రశ్నించడం మొదలుపెట్టారు. 'ఇంట్లో మొత్తం ఎంతమంది?' నిశితను ప్రశ్నించాడు రుద్ర. 'మిథేశ్, నేను ఇంకో ముగ్గురు పనివాళ్లు' సమాధానం ఇచ్చింది. 'ఇద్దరికి ముగ్గురు పనివాళ్లా?' ఆశ్చర్యపోయాడు హెడ్‌కానిస్టేబుల్ రామస్వామి. 'మా ఇల్లు చాలా పెద్దది సార్. ఇద్దరం ఉద్యోగులమే! ఇంటిని చక్కబెట్టేవాళ్లు, వంట చేసేవాళ్లు.. ఇలా ఉండాలిగా' బదులిచ్చింది నిశిత. 'ముందుగా హత్యను ఎవరు చూశారు?' అడిగాడు రుద్ర. రాము వైపు చేయి చూపించింది నిశిత. 'నీ పేరేంటి?' ప్రశ్నించాడు రుద్ర. 'రాము సార్!' అన్నాడు.. 'ఏం చేస్తావ్?' మళ్లీ ప్రశ్నించాడు రుద్ర. 'వంటవాణ్ని సార్' అన్నాడు. 'హత్య జరిగిన సమయంలో ఏం చేస్తున్నావ్?' అని ప్రశ్నించాడు. 'సార్‌కు బ్రేక్‌ఫాస్ట్ రెడీ చేసి గదిలోకి తీసుకెళ్లా సార్.. ఇంతలో ఆయన రక్తపు మడుగులో ఉండటం చూసి భయపడిపోయా. వెంటనే కిందికి వచ్చి అమ్మగారికి చెప్పా' వణికిపోతూనే చెబుతూ ఒక్కసారిగా స్పృహకోల్పోయాడు రాము. వెంటనే అతణ్ని పక్కకు తీసుకెళ్లిన సిబ్బంది.. కాస్త మజ్జిగ అందించారు. మిథేశ్ సిటీలో ఓ పాపులర్ ఆంత్రప్రెన్యూర్ కావడంతో హత్య విషయం దుమారం రేపింది. మిథేశ్ ఇంటి చుట్టూ మీడియా ప్రతినిధులు గుమిగూడారు. అక్కడ అంతా గందరగోళంగా ఉంది. ఇదే సమయంలో అక్కడే ఉన్న పనివాళ్లు రుద్ర దగ్గరికి వచ్చారు. 'సార్.. మేం ఇంటికి వెళ్తాం' అన్నారు. 'ఎందుకు.. అంత అర్జెంట్??' ప్రశ్నించాడు రుద్ర. ఇద్దరూ మిన్నకుండిపోయారు. ఇంటికి వెళ్తామన్న ఇద్దరు పనివాళ్లు దంపతులు. భర్త సుబ్బయ్య తోటమాలిగా పనిచేస్తే.. భార్య శాంతమ్మ ఇంటిని చక్కబెడుతుంది. 'మేడమ్.. మీ భర్త హత్య జరిగిన సమయం సుమారు ఒంటిగంట. అప్పుడు మీరు ఏం చేస్తున్నారు?' నిశితను అడిగాడు రుద్ర. 'మధ్యాహ్నం నాకు నిద్రపోవడం అలవాటు. దీంతో నేను హాల్‌లో పడుకొన్నాను. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికొచ్చిన మిథేశ్.. నాతో ఇదే విషయమై చిన్న గొడవపడ్డాడు. తర్వాత రూమ్‌లోకి వెళ్లి తలుపు వేసుకొన్నాడు. ఇలాంటి గొడవలు మాకు ఎప్పుడూ ఉండేవే. దీంతో నేనూ పడుకొన్నాను. గంట-గంటన్నర తర్వాత రాము పరుగెత్తుకొంటూ వచ్చి నన్ను నిద్రలేపాడు. అయ్యగారు చనిపోయారంటూ బోరుమన్నాడ'ని చెప్తూపోయింది నిశిత. 'మీకు ఎవరైనా శత్రువులు ఉన్నారా?' అని రుద్ర అడిగిన ప్రశ్నకు లేరంటూ తలూపింది నిశిత. 'పనివాళ్లు ఎంతకాలంగా ఇక్కడ పనిచేస్తున్నారు?' అడిగాడు. సుమారు ఐదేండ్లుగా అంటూ బదులిచ్చింది. వాళ్లను కూడా ఇంటరాగేషన్ చేయడానికి రుద్ర వెళ్తుండగా.. 'సార్.. వాళ్ల మీద నాకు ఎలాంటి అనుమానం లేదు. ఎందుకంటే ఒంటిగంట సమయంలో శాంతమ్మ స్టోర్ రూమ్‌లో పాత సామాను సర్దుతున్నది. సుబ్బయ్య మొక్కల పని చూస్తున్నాడు' చెప్పింది నిశిత. 'మరి.. రాము?' సూటిగా ప్రశ్నించాడు రుద్ర. 'వాడు.. వంట వండుతున్నాడు' బదులిచ్చింది. నిశిత చెప్పింది నిజమేనన్నట్టు పనివాళ్లు ఇద్దరు తలూపారు. ఇంతలో రాముకు మెలకువ వచ్చింది. హత్య జరిగిన సమయంలో ఏం చేస్తున్నావంటూ అప్పుడే లేచిన రామును రుద్ర ప్రశ్నించాడు. వంట చేస్తున్నట్టు బదులిచ్చాడు. గదిలో ఎలాంటి క్లూస్ దొరకలేదని ఫోరెన్సిక్ టీమ్ చెప్పింది. 'సార్.. ఇది హై ప్రొఫైల్ కేసు. త్వరగా సాల్వ్ చేయాలి' అంటూ రామస్వామి అంటుండగానే.. 'ఇది హైప్రొఫైల్ కేసు.. నిజమే బాబాయ్.. అయితే, లో ఐక్యూతో నేరస్తులు ఇంత త్వరగా దొరుకుతారని అనుకోలేదు' అంటూ రుద్ర నవ్వాడు. ఏమీ అర్థం కాలేదన్నట్టు రామస్వామి విస్తుపోయాడు. ఇంతలో లేడీ కానిస్టేబుల్ నిశితను తమదైన శైలితో విచారించడంతో అసలు విషయాన్ని మొత్తం చెప్పేసింది. అంతకుముందే రాముకు కూడా ఇదే ట్రీట్‌మెంట్ ఇవ్వడంతో.. నిశిత, తాను కలిసే మిథేశ్‌ను హత్య చేసినట్టు ఒప్పేసుకొన్నాడు. ఇంతకీ, మిథేశ్‌ను నిశిత-రాము కలిసి హత్య చేశారని రుద్ర ఎలా కనిపెట్టినట్టు?

### అది ఎవరు?

మిథేశ్ హత్య జరిగిన సమయం మధ్యాహ్నం ఒంటిగంట. ఆ సమయంలో ఎవరైనా లంచ్ చేస్తారు. అయితే, మిథేశ్‌కు బ్రేక్‌ఫాస్ట్ ఇవ్వడానికి వెళ్లానని రాము అబద్ధం చెప్పి రుద్రకు అనుమానం కలిగించాడు. మరోవైపు, మిథేశ్ హత్య జరిగిన సమయంలో తాను పడుకొన్నానని, రాము వచ్చి పిలిస్తేనే తనకు మెలకువ వచ్చిందన్న నిశిత.. హత్య సమయంలో పనిమనుషులు ఎవరేం చేస్తున్నారో కరెక్ట్‌గా చెప్పింది. అంటే, ఆమె నిద్రపోవడం అబద్ధమని తేలింది. కాగా, భార్య-భర్తలైన పనివాళ్లు సుబ్బయ్యకు, శాంతమ్మకు అనుమానం రాకుండా రాము, నిశిత కలిసే ఈ హత్య చేశారని, రాముతో తనకున్న అక్రమ సంబంధాన్ని కనిపెట్టిన మిథేశ్ ఎక్కడ దాన్ని బయటపెడతాడోనన్న భయంతో నిశిత ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్టు విచారణలో తేలింది.

## ఈ రెండు ఇన్ఫెక్షన్లు క్యాన్సర్‌కు ప్రధాన కారణం కావచ్చు



క్యాన్సర్ ఒక ప్రమాదకరమైన, తీవ్రమైన వ్యాధి, ఇది శరీరంలోని ఏ భాగంలోనైనా సంభవించవచ్చు. దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే, అది మరణానికి కూడా దారితీయవచ్చు. దీని కారణంగా, రోగులు ప్రాణాలు కూడా కోల్పోవచ్చు. అటువంటి ప్రమాదాలను తగ్గించడానికి, మీరు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. క్యాన్సర్ మొదటి దశలో ఉన్నప్పుడు, దాని ప్రారంభ పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తించవచ్చు. ఈ రోజు మనం క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అటువంటి ఇన్ఫెక్షన్ల గురించి తెలుసుకుందాం..

### హెపటైటిస్ బి, సి వైరస్లు

హెపటైటిస్ బి, సి వైరస్‌లు కాలేయ క్యాన్సర్‌కు కారణమయ్యే దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్‌లు. ఈ వైరస్‌లు రక్తం, లైంగిక సంబంధం ద్వారా లేదా తల్లి నుండి బిడ్డకు వ్యాపిస్తాయి. హెపటైటిస్ నివారించడానికి మొదటి క్యాన్సర్ వ్యాక్సిన్ 1985 లో ప్రవేశపెట్టారు. హ్యూమన్ పాపిల్లోమావైరస్ ఈ వైరస్ గర్భాశయ క్యాన్సర్‌తో ముడిపడి ఉంది. ఈ బ్యాక్టీరియా కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది.

### గర్భాశయ సంక్రమణ

గర్భాశయ ఇన్ఫెక్షన్ విషయంలో సరైన చికిత్స చాలా ముఖ్యం. ఇది వేగంగా కోలుకోవడానికి సహాయపడుతుంది. ఇది తీవ్రమైన రూపాన్ని తీసుకోకుండా సమయానికి ఆపడం చాలా ముఖ్యం. గర్భాశయ సంక్రమణకు సకాలంలో చికిత్స చేయకపోతే, మహిళలు సంతానోత్పత్తి సంబంధిత సమస్యలను ఎదుర్కొంటారు. గర్భాశయ ఇన్ఫెక్షన్ కారణంగా క్యాన్సర్ వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. గర్భాశయ ఇన్ఫెక్షన్ కారణంగా గర్భాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.

### మానవ పాపిల్లోమావైరస్

హ్యూమన్ పాపిల్లోమా వైరస్ అనేది ఒక రకమైన ఇన్ఫెక్షన్, ఇది తరచుగా లైంగిక సంపర్కం ద్వారా వ్యాపిస్తుంది. వైరస్ కణాలలో మార్పులకు కారణమవుతుంది. దీనివల్ల ఈ క్యాన్సర్ కణాలు అదుపు లేకుండా పెరుగుతాయి. ఒక వ్యక్తి శరీరంలో రోగనిరోధక శక్తి బలహీనమైనప్పుడు ఇది జరుగుతుంది. ఆపై శరీరం ఇకపై వైరస్‌తో పోరాడలేకపోతుంది. ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఆంధ్రజ్యోతి బాధ్యత వహించదు.)

## భూతల స్వర్గం భూటాన్ తక్కువ బడ్జెట్‌లో వెళ్లొద్దామా



ఇండియా పక్కనే ఓ అందమైన ప్రపంచం. చుట్టూ కొండలు, మధ్యలో సుందరమైన ఆవాసాలు. ఇంకా అంతరించిపోని రాచరిక పాలన.. సుందర వనాలకు, ప్రసిద్ధిగాంచిన దేవాలయాలకు నిలయం. అదే భూటాన్ దేశం. చిన్న దేశమే కానీ చింతలేని ప్రజలు. ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన జీవితం గడుపుతున్న ప్రజలు వీరే కావడం మరో విశేషం. ఈ అందమైన టూర్ కోసం ఐఆర్ సీటీసీ కొత్త ప్యాకేజీని ప్రకటించింది. ఇందులో ప్రయాణ చార్జీలు, భోజన సౌకర్యాలు, వసతి కూడా ఉన్నాయి. రాయల్ భూటాన్ ఇంటర్నేషనల్ ప్యాకేజీ పేరుతో దీనిని తీసుకొచ్చింది.

**భూతల స్వర్గం.. భూటాన్**

ఒకప్పుడు ప్రపంచానికి దూరంగా విసిరేసినట్టుగా ఉండే ఈ దేశం ఇప్పుడిప్పుడే ఇంటర్నెట్ సాయంతో అభివృద్ధి చెందుతోంది. ఇక్కడి ప్రజలు ఎక్కువగా బౌద్ధ మతాన్ని అనుసరిస్తారు. వీరి సంప్రదాయ వేషధారణ ప్రతిఒక్కరినీ ఆకట్టుకుంటుంది. హిందూ మతం రెండో అతిపెద్ద మతంగా ఉంది. కలుషితం కాని ప్రకృతి వనరులు ఈ దేశానికి మరో ప్రత్యేకత. నిత్యం పర్యాటకులతో సందడిగా ఉండే ఈ దేశం సహజ అందాలతో కనువిందు చేస్తోంది.

**భూటాన్ టూర్ ప్యాకేజీ వివరాలు..**

**తక్కువ బడ్జెట్ లోనే..**

కోల్ కతా నుంచి ఈ ప్రయాణం మొదలవుతుంది. 9 రాత్రులు, 10 పగళ్లు ట్రిప్ ఉండనుంది. ప్రతి శనివారం సీల్దా నుంచి ట్రైన్ బయలుదేరి వెళ్తుంది. ఇందుకు సంబంధించి భూటాన్ అందాలను చూపుతూ ఐఆర్ సీటీసీ విడుదల చేసిన వీడియో ఒకటి కనువిందు చేస్తోంది. టికెట్ ప్రారంభ ధర రూ. 63,900గా తెలిపింది. ఈ ప్యాకేజీ వివరాలు తెలుసుకోవాలనుకునేవారు ముందుగా ఐఆర్ సీటీసీ వెబ్ సైట్ కు వెళ్లి దానిలో బుక్ నౌ అనే ఆప్షన్ ద్వారా తెలుసుకోవచ్చు.

## ఊపిరితిత్తుల ఆరోగ్యం కోసం టాప్ 10 టిప్స్..! ఇవి ఫాలో అయ్యి చూడండి ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి



గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట వ్యాయామం చేయవద్దు. వాకింగ్, జాగింగ్ లేదా శ్వాస వేగాన్ని పెంచే ఇతర వ్యాయామాలు చేయడం వల్ల గాలిలోని హానికరమైన కణాలు లోపలికి వెళ్లే అవకాశం ఉంది. తగినంత నీరు తాగడం వల్ల మీ శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపించవచ్చు. ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి రోజు కనీసం 8 నుండి 10 గ్లాసుల నీరు తాగడం మంచిది. గాలి కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను ఎదుర్కోవడానికి ఉత్తమ మార్గాలలో ఒకటి మీ రోగనిరోధక శక్తిని పెంచడం. దీని కోసం విటమిన్ సి, విటమిన్ ఇ వంటి ముఖ్యమైన పోషకాలు బాగా ఎక్కువగా ఉండే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా అవసరం. మీ శ్వాసకోశ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మీ ఆహారంలో పోషకాలు ఉండేలా చూసుకోండి. మీరు ధూమపానం చేస్తుంటే వెంటనే మానేయాలి. ముఖ్యంగా కాలుష్యం ఎక్కువగా ఉండే నగరంలో నివసిస్తుంటే ఇది చాలా ముఖ్యం. సిగరెట్ తాగడం కంటే మీ ఊపిరితిత్తులకు హాని కలిగించేది మరొకటి ఉండదు. సిగరెట్లలోని హానికరమైన రసాయనాలు గాలిలోని హానికరమైన కణాలతో కలిసి మీ ఊపిరితిత్తులకు చాలా ఎక్కువ నష్టం కలిగిస్తాయి. ప్రతి రోజు శ్వాస వ్యాయామాలు చేయడం ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కడుపుతో శ్వాసించడం, పెదవులను దగ్గరగా ఉంచి శ్వాసించడం వంటి వ్యాయామాలు చేయవచ్చు. మీ ఊపిరితిత్తులను రక్షించుకోవడానికి స్పృహతో కూడిన ప్రయత్నం అవసరం. అధిక కాలుష్యం ఉన్నప్పుడు శ్రమతో కూడిన కార్యకలాపాలను నివారించడం, నీటిని పుష్కలంగా తీసుకోవడం, పోషకమైన ఆహారం తీసుకోవడం, ధూమపానం మానేయడం, శ్వాస వ్యాయామాలు చేయడం ద్వారా మీరు మీ శ్వాసకోశ ఆరోగ్యాన్ని, మొత్తం ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరచుకోవచ్చు.

## హైదరాబాద్ టు బెంగళూరు బుల్లెట్ రైలు.. కేవలం రెండు గంటల్లోనే



హైదరాబాద్ వాసులు బుల్లెట్ రైలు ఎక్కే రోజులు ఎంతో దూరంలో లేవు. దేశంలోని ప్రధాన నగరాలను బుల్లెట్ రైలుతో అనుసంధానించే భారీ ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. హైదరాబాద్–ముంబై మధ్య 709 కిలోమీటర్ల మేర హైస్పీడ్ కారిడార్ నిర్మించాలని రైల్వే నిర్ణయించింది. ఈ కారిడార్‌ను బెంగళూరు వరకు విస్తరించాలని భావిస్తోంది. దీంతోపాటు మైసూరు–చెన్నై మధ్య నిర్మించ తలపెట్టిన హైస్పీడ్ రైలు కారిడార్‌ను కూడా హైదరాబాద్ వరకు విస్తరించాలని యోచిస్తోంది. అదే జరిగితే హైదరాబాద్ నుంచి ముంబై, చెన్నై, బెంగళూరుకు మధ్య ప్రయాణ దూరం గంటల్లోకి తగ్గిపోతుంది. ప్రస్తుతం ముంబై–అహ్మదాబాద్ మధ్య జపాన్ సంస్థ సాంకేతికత, ఆర్థిక సాయంతో హైస్పీడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. ఈ మార్గంలో జపాన్ తయారీ బుల్లెట్ రైలు నడవనుంది. ఆ తర్వాతి దశలో మరిన్ని హైస్పీడ్ కారిడార్లు నిర్మించనున్నారు. వాటిలో పైన పేర్కొన్న హైదరాబాద్–ముంబై, హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై మార్గాలు కూడా ఉన్నాయి. వీటిలో హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగళూరు కారిడార్లను ఎలివేటెడ్, భూగర్భ మార్గాల్లో నిర్మిస్తారు. హైదరాబాద్–బెంగళూరు మధ్య దూరం 618 కిలోమీటర్లు. సాధారణ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లేందుకు 11 గంటలు, వందేభారత్‌లో ఎనిమిదిన్నర గంటల సమయం పడుతోంది. అదే బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే కేవలం 2 గంటల్లోనే బెంగళూరు చేరుకునే వెసులుబాటు లభిస్తుంది. అలాగే, హైదరాబాద్–చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు కాగా, సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అయితే 15 గంటల సమయం పడుతుంది. బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే ఈ సమయం రెండున్నర గంటలకు తగ్గిపోతుంది. అయితే, ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు 10 నుంచి 13 సంవత్సరాలు పడుతుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.

# మీ ప్రియమైన వారితో బెస్ట్ టూర్ ప్లాన్ చేస్తున్నారా..? అద్భుతమైన ప్రదేశాలు ఇవే



ప్రేమికుల వారం కొనసాగుతోంది.. ఇప్పుడు ప్రేమికులంతా ఫిబ్రవరి 14 అంటే వాలెంటైన్స్ డే కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో వారు ఒకరినొకరు ప్రత్యేకంగా భావించడానికి ఏ చిన్న అవకాశాన్ని కూడా వదిలిపెట్టరు. ఆ రోజు వారిద్దరూ కలిసి ప్రపంచానికి దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో గడపాలని కోరుకుంటారు. అదే సమయంలో కొంతమంది ప్రేమికులు మంచి, అందమైన పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్తుంటారు. మీరు కూడా ప్రేమికుల రోజున మీ భాగస్వామితో కలిసి బయటకు వెళ్లాలనుకుంటే, ఇక్కడ మేము మీకు కొన్ని ప్రదేశాల గురించి చెబుతున్నాము. మీరు ఈ ప్రదేశాలను సందర్శించి ఒక రోజులో తిరిగి రావచ్చు. ప్రేమికుల రోజున మీ భాగస్వామితో కలిసి వెళ్లడానికి ఉత్తమమైన ప్రదేశాలను చూడండి

**బృందావనం:** చాలా మంది జంటలు తమ భాగస్వాములతో కలిసి బృందావనం వెళ్లాలని కోరుకుంటారు. ఇది ఆధ్యాత్మిక ప్రదేశం అయినప్పటికీ, మీరు ఇక్కడ ప్రశాంతమైన రోజు కోసం వెళ్ళవచ్చు. శ్రీకృష్ణుడు, రాధా రాణిలకు అంకితం చేయబడిన ఇక్కడి ఆలయాలు చాలా అందంగా ఉంటాయి.. మీరు ఢిల్లీలో ఉంటున్నట్టయితే, బృందావన్ నుండి ఒక రోజులో ఈజీగా తిరిగి రావచ్చు.

**ముర్తల్:** మీరు ప్రయాణంతో పాటు తినడం, తాగడం ఇష్టపడే వారైతే.. ఈ ప్రదేశాన్ని సందర్శించవచ్చు. ముర్తల్ ఢిల్లీ వాసులకు ఒక ఆసక్తికరమైన ప్రదేశం. వారాంతాల్లో చాలా రద్దీగా ఉంటుంది. ఇక్కడ కొన్ని ప్రసిద్ధ ధాబాలు ఉన్నాయి. ఇక్కడ లభించే పరాఠాలు చాలా ఫేమస్. ఇక్కడ మీరు ఒక రోజంతా హాయిగా గడిపేసి తిరిగి ఇంటికి వెళ్ళే ప్రయాణ ప్రదేశాలు ఇక్కడ చాలా ఉన్నాయి. రాత్రి వేళ దూడకు జన్మనిచ్చిన గేదె.. ఉదయాన్నే చూసిన యజమాని షాక్

**ఆగ్రా:** ప్రేమ పక్షులకు ఆగ్రా అత్యంత అందమైన ప్రదేశం. ఫిబ్రవరి నెలలో ఇక్కడ వాతావరణం అంత వేడిగా ఉండదు. అంత చల్లగా ఉండదు. మీ భాగస్వామితో కలిసి ఆగ్రాలోని తాజ్ మహల్‌ని సందర్శించండి. ఆపై ఇక్కడ మరికొన్ని ఇతర పర్యాటక ప్రదేశాలను కూడా చుట్టేయండి.

**మనేసర్:** ఢిల్లీ వాసులకు కొత్తగా ఇష్టమైన ప్రదేశాలలో మనేసర్ కూడా ఒకటి. ఈ ప్రదేశం ఢిల్లీ నుండి కేవలం 55 కిలోమీటర్ల దూరంలో ఉంది. మీరు ఇక్కడికి ఒక రోజు వచ్చి హోటల్ లేదా రిసార్ట్‌లో బస చేయవచ్చు. ఇది కాకుండా, ఇక్కడ సందర్శించడానికి కొన్ని ప్రదేశాలు ఉన్నాయి.

**దమ్దామా సరస్సు:** ఢిల్లీలో నివసించే వారు తమ భాగస్వామితో కలిసి గురుగ్రామ్‌లోని దమ్‌డమా సరస్సుకి కూడా వెళ్ళవచ్చు. ఇక్కడ మీరు బోటింగ్ ఆనందించవచ్చు. ఇది కాకుండా, మీరు ఇక్కడ క్యాంపింగ్ మరియు కొన్ని కార్యకలాపాలను ఆస్వాదించవచ్చు. ఈ ప్రదేశం ఒకే రోజులో సందర్శించడానికి కూడా బాగుంటుంది.

# భారతదేశంలో వేగంగా వ్యాప్తి చెందుతున్న రెండు క్యాన్సర్లు.. మహిళలకు ప్రమాదం!

ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మరణాలకు క్యాన్సర్ కూడా ఒక ప్రధాన కారణం. నేడు ప్రపంచం మొత్తం దాని గుప్పిట్లో ఉంది. కొత్త క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. భారతదేశం కూడా ఈ ప్రమాదకరమైన వ్యాధికి అతీతంగా లేదు. ఇది వేగంగా వ్యాపిస్తోంది. మనం డేటాను పరిశీలిస్తే.. 2019 లో భారతదేశంలో దాదాపు 12 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం 9.3 లక్షల మరణాలు సంభవించాయి. ఇది ఆసియాలో రెండవ స్థానంలో ఉంది. క్యాన్సర్ ప్రధానంగా యువత, మహిళలను లక్ష్యంగా చేసుకుంటోంది. అయితే, ఇటీవలి డేటా ప్రకారం.. రెండు రకాల క్యాన్సర్లు మహిళల్లో వేగంగా వ్యాప్తి చెంది మరణానికి కారణమవుతున్నాయి.

**మహిళలు బాధితులుగా మారుతున్నారు:** ఓలా నుంచి మరో కొత్త స్కూటర్.. ఒక్కసారి ఛార్జ్‌తో 320 కి.మీ దూరం! లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి జెపి నడ్డా సమాధానంగా నేషనల్ నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ (ఎన్‌సిడి) పోర్టల్‌ను ఉటంకిస్తూ, దేశంలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయని, పెద్ద సంఖ్యలో మహిళలు దీనికి బలైపోతున్నారని అన్నారు. ఈ రెండు రకాల క్యాన్సర్లకు ఇప్పటివరకు 23 కోట్లకు పైగా పరీక్షలు జరిగాయని ఆయన అన్నారు. దేశంలో ఎంత మంది మహిళలు రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు? దేశంలో 14 కోట్లకు పైగా మహిళలకు రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామని కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి. నడ్డా తెలిపారు. ఈ కాలంలో 57,184 మంది మహిళల్లో రొమ్ము క్యాన్సర్ గుర్తించారు. వారిలో 50,612 మంది మహిళలు చికిత్స పొందుతున్నారు. దీనితో పాటు, మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదం కూడా వేగంగా పెరుగుతోంది. దేశంలో 9 కోట్లకు పైగా



మహిళలకు గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామని కేంద్ర మంత్రి నడ్డా తెలిపారు. ఈ వ్యాధి 96,747 మంది మహిళల్లో గుర్తించారు. దీని కింద 86,196 మంది మహిళలు చికిత్స పొందుతున్నారు. %చీూ-చీజణ% కింద నాన్-కమ్యూనికేషన్ వ్యాధుల (%చీజణ%లు) నిర్ధారణ, నిర్వహణ కోసం 2018లో కేంద్ర ప్రభుత్వం జాతీయ %చీజణ% పోర్టల్‌ను ప్రారంభించింది.

# చార్‌ధామ్ యాత్రకు వెళ్లే భక్తులకు శుభవార్త.. ఈసారి వారికి ప్రత్యేక సౌకర్యం



చార్‌ధామ్ యాత్రకు వెళ్లే భక్తులకు యాత్ర ట్రస్ట్ గొప్ప శుభవార్త ప్రకటించింది. ఈ సంవత్సరం చార్ ధామ్ యాత్ర ఏప్రిల్ 30న అక్షయ తృతీయ పండుగ నాడు ప్రారంభమవుతుంది. గంగోత్రి, యమునోత్రి ధామ్ తలుపులు తెరవడంతో యాత్ర ప్రారంభమవుతుంది. బద్రీనాథ్ ఆలయ తలుపులు మే 4న తెరుచుకుంటాయి. కేదార్‌నాథ్ ధామ్ తెరిచే తేదీని మహాశివరాత్రి పండుగ నాడు నిర్ణయిస్తారు. ఈ మేరకు గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే అధ్యక్షతన జరిగిన యాత్ర నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏప్రిల్‌లో ఉత్తరాఖండ్‌లో ప్రారంభమయ్యే చార్ ధామ్ యాత్ర సందర్భంగా భక్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో పాటు, ఇంటర్నెట్‌ను ఉపయోగించలేని యాత్రికులు ఎటువంటి సమస్యను ఎదుర్కోకుండా ఉండటానికి ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కూడా చేయబడుతుంది. చార్‌ధామ్ యాత్రకు సంబంధించి యాత్ర ట్రాన్సిట్ క్యాంప్ ప్రాంగణంలో గర్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే అధ్యక్షతన జరిగిన సమావేశంలో యాత్ర పరిపాలన గత తప్పుల నుండి నేర్చుకుని, ఈసారి ప్రయాణీకుల నమోదు విధానాన్ని మార్చాలని నిర్ణయించిందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఈ ఇబ్బంది నుండి ఉపశమనం పొందేలా భక్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో పాటు 40 శాతం ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్లు కూడా చేయాలని సమావేశంలో నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఇబ్బంది పడకుండా ఉండటానికి 40 శాతం రిజిస్ట్రేషన్లు ఆఫ్‌లైన్‌లో జరుగుతాయని పాండే చెప్పారు. గతసారి, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ఎంపిక అందుబాటులో లేకపోవడం వల్ల యాత్రికులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. హిమాలయ దేవాలయాలకు సాంప్రదాయ ప్రయాణ క్రమాన్ని రిజిస్ట్రేషన్ తర్వాత యాత్రికులకు ఇచ్చిన స్లాట్‌లలో జాగ్రత్తగా చూసుకోవాలని కూడా సమావేశంలో నిర్ణయించారు. 30 రోజుల పాటు ఉదయాన్నే బార్లీ నీరు తాగండి.. మీ శరీరంలోమ్యాజిక్ లా చార్‌ధామ్ యాత్ర మార్గాల్లోని అన్ని పనులు ఏప్రిల్ 15 నాటికి పూర్తయ్యేలా చూడాలని పాండే ప్రజా పనుల శాఖను ఆదేశించారు. ఈసారి యాత్ర మార్గంలో ప్రతి పది కిలోమీటర్లకు చీతా పోలీస్ లేదా హిల్ పెట్రోలింగ్ యూనిట్ బృందాన్ని మోహరించాలని కూడా సమావేశంలో నిర్ణయించారు. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గర్వాల్ డివిజన్ రాజీవ్ స్వరూప్ కూడా సమావేశానికి హాజరయ్యారు. చార్‌ధామ్ యాత్ర కోసం దాదాపు రెండు వేల బస్సులను సిద్ధం చేశారు.. అవసరమైతే, కుమావోన్ డివిజన్ నుండి మరిన్ని బస్సులను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.

## భారతదేశంలో బ్రిటిష్ పాలన లేని ఏకైక రాష్ట్రం..! తెలిస్తే షాక్ అవుతారు..!

బ్రిటిష్ వారు భారతదేశాన్ని ఎలా స్వాధీనం చేసుకుని వందల సంవత్సరాలు పాలించారో మనందరికీ తెలుసు. వారు భారతీయ ప్రజలను చాలా దోచుకున్నారు. కానీ ఈ దేశంలో ఒక రాష్ట్రంలో వారి పాలించే కల నెరవేరలేదు. వారు దానిని ఎప్పటికీ జయించలేకపోయారు. ఈ రాష్ట్రం బ్రిటిష్ వారి అణచివేత నుండి ఎలా తప్పించుకోగలిగిందో ఇప్పుడు తెలుసుకుందాం.

**గోవాజీ**

ఈ రాష్ట్రంలో సంపద లేదని లేదా అందంగా లేదని కాదు. దాని అందానికి పర్యాటకుల మొదటి ఎంపిక ఇప్పటికీ ఇదే. సముద్రం చుట్టూ ఉన్న చాలా అందమైన రాష్ట్రం గోవా గురించి మనం మాట్లాడుతున్నాం. పోర్చుగీస్ వారు ఈ రాష్ట్రాన్ని బ్రిటిష్ పాలన నుండి కాపాడారు.

**పోర్చుగీస్ రాక**

బ్రిటిష్ వారికి ముందే పోర్చుగీస్ వారు 1498 సంవత్సరంలో భారతదేశానికి చేరుకున్నారు. వాస్కోడాగామా భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొన్న తర్వాతనే పోర్చుగీస్ వారు ఇక్కడ వ్యాపారం చేయడం ప్రారంభించారు. ఈ సమయంలో బ్రిటిష్ వారికి పోర్చుగీస్ వారికి మధ్య అనేక యుద్ధాలు జరిగాయి. కానీ గోవా ఎప్పుడూ బ్రిటిష్ వారి ఆధీనంలో లేదు.

**బ్రిటిష్ వారి రాక**

బ్రిటిష్ వారు 1608లో భారతదేశంలోని సూరత్‌కు చేరుకున్నారు. వారు వ్యాపారం చేస్తూ భారతీయ వనరులను సంపదను తమ దేశానికి తరలించారు. క్రమంగా వారు దేశాన్ని ఆక్రమించడం కూడా ప్రారంభించారు. అయితే వారు 1947లో



భారతదేశాన్ని విడిచి వెళ్లవలసి వచ్చింది.

**గోవా విముక్తి**

భారతదేశంలోని గోవా రాష్ట్రం వారి పాలనలో లేదు. దేశం మొత్తం స్వాతంత్ర్యం పొందినప్పటికీ.. గోవా పోర్చుగీస్ పాలనలోనే ఉంది. పోర్చుగీస్ వారు భారతదేశంలో దాదాపు 400 సంవత్సరాలు ఉన్నారు.

**స్వాతంత్ర్యం తర్వాత కూడా..**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా కొన్ని సంవత్సరాలు గోవా పోర్చుగీస్ వారి పాలనలో కొనసాగింది. తరువాత గోవాను 1961లో పోర్చుగీస్ వారు విడిచి వెళ్లడంతో గోవా రాష్ట్రం భారతదేశంలో పూర్తిగా కలిసిపోయింది.

# తెలంగాణలో ప్రజలు వదిలేసి వెళ్లిపోయిన వేల కోట్ల విలువైన ఈ భూములు ఎవరికి చెందుతాయి ?



"తెలంగాణలో రూ.10 వేల కోట్లకు పైగా విలువైన ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయి. వాటిపై అధికారులతో సమీక్షించాం. మార్చి 15లోగా క్షేత్రస్థాయిలో సర్వే చేసి వివరాలు ఇవ్వాలని చెప్పాం" అంటూ కేంద్ర హెూం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు.దీంతో ఇప్పుడు ఈ ఎనిమీ ప్రాపర్టీ లెక్కలు తేల్చే పనిలో ఉన్నారు అధికారులు.ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎనిమీ ప్రాపర్టీలున్నాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. వీటిలో చాలావరకు అన్యాక్రాంతమైనట్లుగా అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు వాటిని తిరిగి తీసుకోవడం అధికారులకు సవాలుగా మారనుందనే చెప్పాలి."అధికారులు చెబుతున్న వివరాల ప్రకారం, చాలా ప్రాంతాల్లో ఇవి ఆక్రమణకు గురైనట్లుగా తెలుస్తోంది. వాటిని ఏ విధంగా తిరిగి స్వాధీనం చేసుకోవాలనే విషయాన్ని ఆలోచిస్తాం. అవసరమైతే తిరిగి ప్రజలకే అందించేలా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది" అని చెప్పారు బండి సంజయ్.

**హైదరాబాద్ చుట్టుపక్కలే ఎక్కువ**

ఎనిమీ ప్రాపర్టీస్ తెలంగాణలో నాలుగు జిల్లాల్లో ఉన్నప్పటికీ హైదరాబాద్ చుట్టుపక్కలే ఎక్కువగా ఉన్నాయి.హైదరాబాద్ జిల్లా బాకారంలో 5,578 గజాలు, బహదూర్ పురాలోని రికాబ్ గంజ్‌లో 3,300 గజాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో 40 ఎకరాలు, వికారాబాద్ జిల్లా అలంపల్లిలో 17.22 ఎకరాలు ఉన్నాయని రెవెన్యూ అధికారులు, కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ, మియాపూర్ పరిధిలో ఎనిమీ ప్రాపర్టీలు రికార్డుల్లో ఉన్నట్లుగా చెబుతున్నప్పటికీ, ఏళ్ల తరబడిగా పట్టించుకోకపోవడంతో అన్యాక్రాంతమైనట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. "హైదరాబాద్ జిల్లా పరిధిలోని షేక్‌పేట మండలం, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఓల్డ్ బోయిన్‌పల్లి, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ, శేరిలింగంపల్లి మండలం మియాపూర్, గండిపేట, పుప్పాలగూడ ప్రాంతాల్లో ఎనిమీ ప్రాపర్టీలున్నాయి.వాటిపై అజమాయిషీ లేకపోవడంతో ఆక్రమణలకు గురవుతూ వచ్చాయి. ఈ ప్రాంతాల్లో దాదాపు 1,500 ఎకరాల ఎనిమీ ప్రాపర్టీ భూముల లెక్క తేలాల్సి ఉంది" అని రంగారెడ్డి జిల్లాకు చెందిన మాజీ రెవెన్యూ అధికారి ఒకరు బీబీసీకి చెప్పారు.ప్రస్తుతం ఈ భూములు ఎన్ని ఉన్నాయనేది పూర్తి వివరాలు తీసే పనిలో ఉన్నారు అధికారులు.

**ఏమిటీ ఎనిమీ ప్రాపర్టీ ?**

దేశంలో ఎనిమీ ప్రాపర్టీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 'ది ఎనిమీ ప్రాపర్టీ యాక్ట్ - 1968'ను తీసుకువచ్చింది. 1968 జులై 10 నుంచి ఇది అమల్లోకి వచ్చింది.ఎనిమీ ప్రాపర్టీస్ చట్టం ప్రకారం, ఆస్తులకు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ ఫర్ ఇండియా (సెపీ) పర్యవేక్షణ ఉంటుంది. ఇది కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉంటుంది.రాష్ట్రాల్లో జిల్లాస్థాయిలో కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యత ఉంటుంది.1962లో భారత్, చైనా మధ్య 1965, 1971లో భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధాలు జరిగాయి.ఈ యుద్ధాల తర్వాత కొందరు భారత్‌ను విడిచి చైనా, పాకిస్తాన్‌లకు వలస వెళ్లిపోయారు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో యుద్ధాల తర్వాత పెద్ద సంఖ్యలో ముస్లింలు తమకు సంబంధించిన భూములు, స్థిరాస్తులను వదిలి వలస వెళ్లిపోయారు."1968లో వచ్చిన చట్టం మేరకు అలా వలస వెళ్లిపోయిన వారి భూములు, ఇతర స్థిరాస్తులు స్వాధీనం చేసుకుంటున్నట్లుగా అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది" అని బీబీసీకి చెప్పారు మాజీ ఐఏఎస్ అధికారి సురేష్ పొద్దార్.ఈ ఆస్తుల ఆక్రమణలు, వివాదాలు రేగడంతో వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. దీంతో ఈ భూములకు ట్రస్టీగా సెపీ, యజమానిగా వేరే దేశానికి వలస వెళ్లిపోయిన వ్యక్తి ఉంటారని 2005లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.అయితే, కేంద్ర ప్రభుత్వం 2016లో ఎనిమీ ప్రాపర్టీస్ చట్టానికి సవరణ చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది. దీని ప్రకారం ఎనిమీ ప్రాపర్టీకి యజమానిగా కేంద్ర ప్రభుత్వం ఉంటుంది.ఈ చట్ట సవరణ బిల్లును 2017 మార్చి 14న లోక్‌సభ ఆమోదించింది.అలాగే, ఈ చట్టంలోని సెక్షన్ 8(ఏ) ప్రకారం ఈ ఆస్తులను అమ్ముకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది.నగరాల్లోని అత్యంత కీలకమైన ప్రాంతాల్లో ఎనిమీ ప్రాపర్టీస్ ఉండటం కారణంగా మార్కెట్ విలువ వేల కోట్లకు చేరుకుంది. దీంతో ప్రైవేటు వ్యక్తులు, కేంద్ర ప్రభుత్వం మధ్య వీటిపై కోర్టుల్లో వివాదాలు నడుస్తున్నాయి."రంగారెడ్డి జిల్లాలో చాలావరకు భూములు ఆక్రమణకు గురయ్యాయి. వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవడం ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలా కష్టంతో కూడుకున్నది" అని చెప్పారు సురేష్ పొద్దార్.కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఎనిమీ ప్రాపర్టీ విషయంలో లెక్కలు తేల్చుతుండటంతో, మున్ముందు ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది చూడాల్సి ఉందన్నారు పొద్దార్.మార్చి 15లోగా ఎనిమీ ప్రాపర్టీ లెక్కలు సమర్పించాలని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆదేశించిన క్రమంలో అధికారుల సర్వే కీలకం కానుంది. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా పరిధిలో వందల కోట్ల విలువైన భూములకు సంబంధించి లెక్కలు తేలాల్సి ఉంది.

రూ.లక్ష కోట్ల ఎనిమీ ప్రాపర్టీస్

తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా ఎనిమీ ప్రాపర్టీస్ ఎన్ని ఉన్నాయనే విషయంపై స్పష్టత రావాల్సి ఉందని పేరు వెల్లడించడానికి ఇష్టపడని రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. దీనిపై సర్వే జరుగుతున్నట్లు తెలిపారు."ఎనిమీ ప్రాపర్టీల విషయంలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ తక్కువగా ఉండేది. దీనివల్ల దశాబ్దాలుగా సరైన నిఘా లేకపోవడంతో ఆక్రమణకు గురయ్యాయి. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆ లెక్కలు తీసే పనిలో ఉంది" అని ఆయన చెప్పారు.2017నాటికి దేశవ్యాప్తంగా 9500 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నట్లుగా ప్రభుత్వం గుర్తించిందని పీఆర్ఎస్ ఇండియా తన కథనంలో పేర్కొంది.ఇవి చాలావరకు పాకిస్తాన్‌కు వలస వెళ్లి, అక్కడ స్థిరపడిన వారివేనని ప్రభుత్వం చెబుతోంది. అప్పటికి ఈ ఆస్తుల విలువ రూ.1,04,339 కోట్లు ఉన్నట్లుగా పీఆర్ఎస్ ఇండియా కథనంలో ప్రస్తావించింది.

ఎనిమీ, ఎవాక్యూ ప్రాపర్టీల మధ్య తేడా ఏంటి?

ఎనిమీ ప్రాపర్టీలే కాదు, ఎవాక్యూ ప్రాపర్టీ పేరుతో కూడా భారత్‌లో ఆస్తులున్నాయి. ఇవి కూడా ఎక్కువగా హైదరాబాద్ చుట్టుపక్కలే ఉన్నాయి.ఎవాక్యూ ప్రాపర్టీని కాందిశీకుల భూమి అని కూడా పిలుస్తారు.దేశ విభజన సమయంలో జరిగిన ఘర్షణల తర్వాత పెద్ద సంఖ్యలో ముస్లింలు వారి భూములు, స్థిరాస్తులను వదిలి పాకిస్తాన్‌కు వలస వెళ్లారు.అలా వెళ్లిన వారి ఆస్తులను ఎవాక్యూ ప్రాపర్టీగా పిలుస్తారని సురేష్ పొద్దార్ చెప్పారు. ఎనిమీ, ఎవాక్యూ ప్రాపర్టీలు రెండూ వలస వెళ్లిపోయిన వారికి చెందిన భూములే అయినప్పటికీ, వారు వలస వెళ్లిన కాలం వేర్వేరు అని వివరించారు సురేష్ పొద్దార్.

# కుంభమేళాతో కోనసీమలో కొందరు రైతుల ఆనందం

కొన్నేళ్లుగా సరైన గిట్టుబాటు ధర లేక, పెట్టుబడి ఖర్చులు రాక నష్టాలలోనే సాగు చేస్తోన్న కోనసీమ కొబ్బరి రైతులలో ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న కుంభమేళా ఉత్సాహం నింపింది.కోనసీమ నుంచి భారీ సంఖ్యలో కొబ్బరికాయలు కుంభమేళాకు ఎగుమతి కావడంతో ఇక్కడి రైతులు చాలాకాలం తర్వాత లాభాలు కళ్లజూశారు.ఒకప్పుడు గోదావరి జిల్లాల్లో "కొబ్బరి చెట్టు కొడుకు కన్నా మిన్న" అనే సామెత బాగా వినపడేదని పెద్దలు చెబుతుంటారు. కొడుకులు చూసినా చూడకపోయినా ఇంటి దగ్గర పది కొబ్బరి చెట్లు ఉంటే బతికేయవచ్చు అనే నమ్మకంతో ఇక్కడి ప్రజలు ఉండేవారు.అంతటి వైభవం ఉన్న కొబ్బరి పంటను నమ్ముకున్న రైతులు కొన్నాళ్లుగా నష్టాల్లో ఉన్నారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే గిట్టుబాటు ధర సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చారు.సరిగ్గా ఈ సమయంలోనే గతనెలలో ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా మొదలైంది.కుంభమేళాలో జరిగే పూజలు, ఇతరత్రా వైదిక కార్యకలాపాల కోసం కోనసీమ జిల్లా నుంచి పెద్దసంఖ్యలో కొబ్బరికాయలు ఎగుమతి కావడం, ధర కూడా 14 నుంచి 16 రూపాయల వరకు చేరడంతో రైతులు, వ్యాపారులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

**ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తిన కొబ్బరికాయలు**

"ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగుతున్న కుంభమేళా.. కోనసీమ కొబ్బరి రైతులకు వరం అనే చెప్పాలి. కుంభమేళాకు లక్షల సంఖ్యలో కొబ్బరికాయలు ఎగుమతి కావడం, ఒక్కసారిగా డిమాండ్ ఏర్పడటంతో కొబ్బరి ధరలు అమాంతం పెరగడం ఆనందదాయకం. చాలాకాలం తర్వాత కొబ్బరి ధరలు పెరగడం వల్ల రైతులు చాలా ఉత్సాహంగా ఉన్నారు" అని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన కొబ్బరి రైతు, కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ సీఈవో అడ్డాల గోపాలకృష్ణ బీబీసీకి తెలిపారు.మరో రైతు, అమలాపురానికే చెందిన అబ్బిరెడ్డి రంగబాబు మాట్లాడుతూ "మా కొబ్బరి కాయ కుంభమేళాకు వెళ్లింది కాబట్టే ఎంతో కొంత గిట్టుబాటు ధర వచ్చింది. ఐదారేళ్ల కిందట ఐదారు రూపాయలే ఉండగా, మొన్నటివరకు పది రూపాయలు రావడం గగనంగా మారింది. ఇప్పుడు ఏకంగా 14 రూపాయలకు కొంటున్నారు" అని అన్నారు.ఇక మరో రైతు వంకాయల స్వామి ప్రకాశ్ మాట్లాడుతూ.. 'నా పొలంలోని కాయలు కుంభమేళాకు వెళ్లడంతో వెయ్యి కాయల ధర రూ. 16 వేల నుంచి 16,500 వరకు వెళ్లింది' అని సంతోషాన్ని వెలిబుచ్చారు.కాగా, కుంభమేళా తర్వాత పరిస్థితి ఏమిటనే ఆందోళన కోనసీమ కొబ్బరి రైతుల్లో కనిపిస్తోంది."కుంభమేళా అయిపోతోందన్న భయం ఇక్కడి రైతుల్లో కనిపిస్తోంది. ధర మళ్లీ నెమ్మదిగా పాత స్థితికి చేరుకుంటుందన్న ఆందోళన రైతుల్లోఉంది" అని గోపాలకృష్ణ అన్నారు.

**కొబ్బరి రైతుల సమస్యేంటి?**

ప్రపంచ కొబ్బరి ఉత్పత్తిలో భారతదేశం మూడో స్థానంలో ఉంది. ఉత్పత్తిలో దేశంలో కేరళ, తమిళనాడు, కర్ణాటక తరువాత ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో ఉంది.రాష్ట్రంలో దాదాపు మూడు లక్షల ఎకరాల వరకు కొబ్బరి విస్తీర్ణం ఉండగా, ఒక్క డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే లక్షా 5వేల ఎకరాల్లో కొబ్బరి పంట





సాగవుతోంది.

2000 సంవత్సరం వరకు కొబ్బరి సాగు బాగానే ఉండేది.అయితే ఆ తర్వాతి నుంచి ఎర్ర నల్లి, తెల్ల దోమ వంటి తెగుళ్లు ఆశించడంతో దిగుబడి బాగా తగ్గింది.మరోవైపు మార్కెట్లో ధరలు హెచ్చుతగ్గులుగా ఉండటం వల్ల కూడా నష్టపోతున్నామని కొబ్బరి రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**అమెరికా నుంచి వచ్చిన తెల్లదోమతో..**

"కోనసీమలో ఎకరం కొబ్బరి తోట ఉంటే ప్రతి నెలా వెయ్యి కొబ్బరి కాయలు దించే వారు. కానీ 2000 సంవత్సరంలో అమెరికా నుంచి వచ్చిన తెల్లదోమ వల్ల పంట తీవ్రంగా దెబ్బతిని కాయసైజు, నాణ్యత తగ్గింది. దేశంలో ముందుగా పొలాచ్చిలో కనిపించిన ఆ తెల్ల దోమ ఆ తర్వాత అన్ని ప్రాంతాల్లోని కొబ్బరి పంటలనూ నాశనం చేసింది. అప్పటి నుంచి దిగుబడులు తగ్గాయి. గతంలో ప్రతి నెలా లేదంటే 45 రోజులకు పంట వచ్చేది. ఇప్పుడు మూడు, నాలుగు నెలలకు పంట వస్తోంది" అని రైతులు గోపాలకృష్ణ, అబ్బిరెడ్డి రంగబాబు చెప్పారు.

**కాయ నాణ్యత కూడా..**

"తెల్లదోమ ప్రభావంతో పాటు నల్లతెగులు వల్ల కొబ్బరిపై మచ్చలు ఏర్పడి.. కాయ సైజు తగ్గిపోతోంది. తద్వారా దిగుబడి తగ్గుతోంది. కాయ బాగుంటే ఇచ్చే రేటుకు, మచ్చ ఉన్న కాయకి ఇచ్చే రేటుకు తేడా సగానికి సగం ఉంటుంది. ఒకప్పుడు మొత్తం ఆకు పచ్చగా కనిపించే కొబ్బరితోటలో ఇప్పుడు మచ్చకాయలే ఎక్కువ కనిపిస్తున్నాయి" అని రైతు వంకాయల స్వామి ప్రకాశ్ బీబీసీకి తెలిపారు.పంటకు ఆశించే తెగుళ్లకు రైతులందరూ మందులు స్ప్రే చేస్తేనే ఉపయోగం ఉంటుందని చెబుతున్నారు.పక్క పొలంలోని రైతు చేయకపోయినా.. ఆ పంట తెగులు పక్కనే ఉన్న మందు కొట్టిన పంటను కూడా నాశనం చేస్తోందని, పంట ఎదగనివ్వడం లేదని పేరూరుకు చెందిన రైతు మోటూరు సూరిబాబు అన్నారు.

**'ప్రభుత్వాలు ఆదుకోవాలి'**

"కోనసీమలో కొబ్బరి ఉప ఉత్పత్తుల తయారీ లేకపోవడం వల్ల కేవలం కొబ్బరికాయలు ఎగుమతిపైనే రైతులు ఆధారపడాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు ముందుగా కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తేనే సీజన్‌లతో సంబంధం లేకుండా కొబ్బరి రైతు స్థిరమైన లాభాలను పొందుతారు" అని ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె. శ్రీనివాసరావు బీబీసీతో అన్నారు.అలాగే కేంద్రప్రభుత్వం కొబ్బరికాయలకు గిట్టుబాటు ధరను పెంచాలని ఆయన కోరారు."కేంద్రం ఈ ఏడాది బంతి కొబ్బరికి రూ. 12,100, మిల్లింగ్ కొబ్బరికి రూ.11, 528 గిట్టుబాటు ధరగా ప్రకటించింది. కానీ రైతుకు పెరిగిన పెట్టుబడి ధరలు, దిగుబడి స్థాయిలు చూస్తే ఆ ధరలు ఏమాత్రం సరిపోవు" అని శ్రీనివాసరావు చెప్పారు.

క్వింటా కొబ్బరికి కనీసం రూ. 15 వేలు ఉండాలని రైతులు అడుగుతున్నారని, ఆ మేరకు కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని శ్రీనివాసరావు కోరారు.నాఫెడ్ (నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) లేదా ఆయిల్‌ఫెడ్ (ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి కొబ్బరి కొనుగోలు చేయాలని శ్రీనివాసరావు కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటునిస్తేనే కొబ్బరి రైతు సాగు చేసే పరిస్థితి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బీవీ రమణకొబ్బరి రైతులకు లాభాలు ఎలా తీసుకురావాలన్న దానిపై రాష్ట్ర ప్రభుత్వపరంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బీవీ రమణ బీబీసీకి తెలిపారు."ముందుగా ప్రభుత్వపరంగా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. కోల్డ్ స్టోరేజీల మాదిరిగా రైతులు కొబ్బరి పంట రాగానే అవసరమైతే మూడు, నాలుగు నెలలు దాచుకుని మంచి ధర వచ్చినప్పుడు అమ్మకునే వీలు కల్పిస్తాం" అని ఆయన చెప్పారు.అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేసి కొబ్బరి ఆధారిత ఉత్పత్తుల తయారీ, అమ్మకాన్ని ప్రోత్సహిస్తామని రమణ చెప్పారు.



# తెలంగాణలో పండే 'టమోటా మిర్చి' స్పెషాలిటీ



అది వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామం. పాలడుగుల రామయ్య అనే వ్యక్తి తన ఇంటి అరుగుపై కూర్చుని కొడుకు, కోడలు, ఇంజినీరింగ్ చదువుతున్న మనవడితో తమ కుటుంబ వ్యవసాయ నేపథ్యం గురించి మాట్లాడుతున్నారు. మూడు తరాల అనుభవాల ముచ్చట్లు అవి."మా తాత, నాన్న, నేను, ఆ తర్వాత నా కొడుకు వరకు ఇలాగే కొనసాగుతోంది. ఆ విత్తనాల మూలం ఎక్కడ? ఎలా, ఎప్పుడు అనే విషయాలేవీ మాకు తెలియదు" అన్నారు రామయ్య.దేశవాళీ రకం 'చపాట మిరప' పంట గురించి వారు మాట్లాడుతున్నారు. దీన్నే 'టమోటా మిర్చి' అని కూడా పిలుస్తారు. ఈ పండు మిరపకాయలు టమోటా ఆకారంలో ఉంటాయి.సాధారణ మిరప రకాలతో పోలిస్తే ఎక్కువ ఎరుపు, తక్కువ కారం చపాట మిర్చీ ప్రత్యేకత. అంతేకాదు ఈ పంట తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లాకే పరిమితమని ఇక్కడి అధికారులు చెబుతున్నారు.చపాట మిర్చికి జీఐ ట్యాగ్ (జియోగ్రాఫికల్ ఇండికేషన్) గుర్తింపు ప్రక్రియ చివరి దశలో ఉంది. ఇటీవల 'జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ జర్నల్'లో చపాట మిర్చి వివరాలు ప్రచురితం అయ్యాయి.ఏవైనా ఉత్పత్తులకు ప్రత్యేక లక్షణాలుంటే వాటి భౌగోళిక స్థానం, లక్షణాలను జీఐ ట్యాగ్ గుర్తిస్తుంది. దీనిద్వారా ఆ ఉత్పత్తిని ఇతరులు కాపీ చేయకుండా వాటి మేథోపరమైన హక్కులపై చట్టపరంగా రక్షణ లభిస్తుంది."జీఐ గుర్తింపు వస్తే ఖచ్చితంగా అది మాకు గర్వకారణం. ఎక్కడా లేనిది మా దగ్గరుందంటే గొప్పతనమే కదా!" అని అన్నారు లక్ష్మీప్రసాద్."చిన్నప్పుడు సెలవుల్లో మా పొలానికి వెళ్లేవాడిని. ఇతర రాష్ట్రాల మార్కెట్లకు ఎగుమతి చేసే మిరప బస్తాలను గుర్తుపట్టేలా వాటిపై మా తాతయ్య, నాన్న పేరు మార్కర్ పెన్‌తో రాయడం, బస్తాలు లెక్కపెట్టడం నాకింకా గుర్తుంది" అని ఆయన చెప్పారు.

## చపాట మిర్చి



చపాట మిర్చిని స్థానికంగా దొడ్డుకాయ, లబ్బకాయ, నీటి కాయ, మోదాలు, దేశవాళీ, సింగిల్ పట్టి, డబుల్ పట్టీ, టమోటా.. ఇలా వివిధ రకాల పేర్లతో పిలుస్తారు.జీఐ జర్నల్‌లో ప్రచురించిన వివరాల ప్రకారం.. ఉమ్మడి వరంగల్‌లో నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, ములుగు, శాయంపేట్, పరకాల, నడికుడ, మొగుల్లపల్లి, టేకుమట్ల, చిట్యాల, ఘనపూర్, భూపాలపల్లి, వెంకటాపూర్ ప్రాంతాలకు ఈ పంట సాగు పరిమితమైంది.కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త భాస్కర్ కొంతకాలం 'చపాట'పై పరిశోధనలు చేశారు. ఈ పంట కొన్ని ప్రాంతాలకే పరిమితమవడంపై ఆయన బీబీసీకి వివరించారు.'ఈ ప్రాంతాల్లో అధిక వర్షపాతం, చల్లటి వాతావరణం, కాయ అభివృద్ధి దశలో పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయి. ఇక్కడి ఎర్ర, నల్ల రేగడి నేలల్లో ఉదజని సూచిక (పీహెచ్) 7.5 వరకు ఉండటం వల్ల సాధారణ మిరప రకాలతో పోలిస్తే అధిక రంగు, తక్కువ కారం లక్షణాలుంటాయి. మిరపలోని అతి తక్కువ ఎస్‌హెచ్‌యూ (స్కావిల్లే హీట్ యూనిట్స్)వల్ల ఘాటు తక్కువగా ఉంటుంది" అని భాస్కర్ చెప్పారు.చపాట మిర్చిలోని ప్రత్యేక లక్షణాల వల్ల పచ్చళ్లు, పానీయాలు, ఆహారశుద్ధి, ఐస్‌క్రీమ్ కలర్స్, లిప్ స్టిక్, నూనెల తయారీలలో వాడుతున్నారని ఆయన తెలిపారు.స్థానిక మార్కెట్‌లతో పాటూ జాతీయస్థాయిలో దిల్లీ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలకు చపాట మిర్చి ఎగుమతి చేస్తున్నారు.ప్రతి సంవత్సరం సుమారు ఏడు వేల ఎకరాల్లో 10 వేల మెట్రిక్ టన్నుల చపాట మిర్చి ఉత్పత్తి జరుగుతోందని భాస్కర్ తెలిపారు."ఒక్కో ప్రాంతంలో ఒక్కో పంట ఎక్కువగా పండిస్తుంటారు. మాకు చపాట మిర్చి ప్రత్యేకం. దీని రంగు బాగుంటుంది. పచ్చళ్లకు ఉపయోగిస్తాం. కూరల్లో చిక్కదనం (గ్రేవీ) వస్తుంది. ఏటా ఈ కారం పొడిని పంపాలని దూరప్రాంతాల బంధువులు, స్నేహితుల నుంచి కాల్స్ వస్తాయి" అని తిమ్మంపేటకు చెందిన మహిళా రైతులు, గృహిణులైన నరహరి సునీత, పాలడుగుల స్వప్న వివరించారు.రైతులు చపాట మిర్చి విత్తనాలను సంప్రదాయ పద్ధతిలో ఇంటి వద్దే తయారు చేస్తున్నారు.ఆగస్టులో విత్తనాలు వేసి, నారు పోస్తారు. సెప్టెంబర్ మొదటి వారంలో నాట్లు వేస్తారు. పంట కాలం 5 నుంచి 6 నెలలు.చపాట విత్తన నిల్వలో మహిళలది చెప్పుకోదగ్గ పాత్ర ఉంది.తిమ్మంపేటకు చెందిన శ్రీమతమ్మ ఈ పంట గురించి మాట్లాడుతూ.. "చపాట మిర్చి మా జీవితంలో ఒక భాగం. ఈ పంట సాగులో 50 ఏళ్ల అనుభవం నాది. విత్తనాలు ఇంటి వద్దే తయారు చేస్తాం. నాణ్యమైన కాయల నుంచి విత్తనాలు తీసి ఎండబెట్టి, పురుగు పట్టకుండా పొడరు (రసాయనం కలిపి) నిల్వచేస్తాం. నారు పోసే ముందు మరోసారి ఎండబెడతాం" అని అన్నారు.చపాట మిర్చికి కొన్నేళ్లుగా దోమ, నల్లి తెగుళ్లు సోకుతున్నాయి. తక్కువ విస్తీర్ణంలో సాగయ్యే ఇలాంటి పంటల విత్తనాలు భద్రపరచడం, పరిరక్షించడం సవాల్‌తో కూడుకున్న పని అని శాస్త్రవేత్తలు అంటున్నారు. ప్రతి ఏటా విత్తనశుద్ధి క్రమం తప్పకుండా జరపాలని సూచిస్తున్నారు.వ్యవసాయ శాస్త్రవేత్తల రిపోర్టుల ప్రకారం.. గత 80 ఏళ్ల నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలో చపాట మిర్చి సాగవుతోంది.ప్రత్యేక లక్షణాలున్న ఈ చపాట మిర్చికి జీఐ గుర్తింపు కోసం



వరంగల్ జల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేటకు చెందిన రైతులు సంఘంగా ఏర్పడి 'తిమ్మంపేట చిల్లీ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్' పేరుతో 2022లో దరఖాస్తు చేశారు.కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ పరిధిలోని జన్నారెడ్డి వెంకట్ రెడ్డి హార్టికల్చర్ రీసర్చ్ స్టేషన్ (మల్యాల, మహబూబాబాద్ జిల్లా) జీఐ గుర్తింపునకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక, పరిశోధనా సహకారాలను అందించింది."జీఐ గుర్తింపుతో దూరప్రాంతాల నుంచి మా దగ్గరికే కొనుగోలుదారులు వస్తారు. మార్కెటింగ్ అవకాశాలు మెరుగవుతాయి. మధ్యవర్తులు లేకుండా మా సంఘంతో నేరుగా వ్యాపారం చేయడం వల్ల రైతులకు లాభం చేకూరుతుంది. తక్కువ విస్తీర్ణంలో పండించే పంట కాబట్టి స్థిరమైన ధర పలుకుతుంది" అని తిమ్మంపేట చిల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ అధ్యక్షుడు నరహరి రాజ్‌కుమార్ రెడ్డి బీబీసీతో అన్నారు.'జీఐ ట్యాగ్‌తో చపాట సాగు చేసే రైతులు సొంత లోగోతో బ్రాండ్ క్రియేట్ చేసుకోవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో వీరి ఉత్పత్తులకు ఎక్కువ ధర పలికే అవకాశాలుంటాయి. ఈ పంట సాగు ప్రాంతాల్లో లోకల్ టూరిజం కూడా అభివృద్ధి చెందుతుంది. అంతర్జాతీయ ప్రదర్శనల్లో వరంగల్ చపాట చిల్లీ ఉత్పత్తులు ప్రదర్శించవచ్చు" అని శాస్త్రవేత్త భాస్కర్ తెలిపారు.

# హోమ్‌లోన్ తీసుకునే వారికి ఎల్ఐసీ

## గుడ్‌న్యూస్‌భారీగా వడ్డీ రేట్ల తగ్గింపు



భారతదేశంలోని ప్రజలకు సొంత ఇల్లు అనేది ఓ ఎమోషన్. సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు చాలా మంది కుటుంబాలు తమ పొదుపుతో పాటు లోన్ తీసుకుని మరీ ఇంటి నిర్మాణానికి పూనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇలా లోన్ తీసుకునే వారికి ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ గుడ్‌న్యూస్ చెప్పింది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ గృహ రుణ రుణ రేటుకు బెంచ్‌మార్క్‌ను 25 బేసిస్ పాయింట్లు (0.25 శాతం) తగ్గించింది. ఈ రేటు తగ్గింపు వల్ల ఇప్పటికే ఉన్న రుణగ్రహీతలతో పాటు కొత్త గృహ రుణ గ్రహీతలకు ప్రయోజనం చేకూరుస్తుందని ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 9, 2025న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 0.25 శాతం తగ్గించిన తర్వాత గృహ రుణ బెంచ్‌మార్క్‌లో ఈ రేటు తగ్గింపు ప్రకటించారు. ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ ద్వారా గృహ రుణాలకు వడ్డీ రేటు ఇప్పుడు 8 శాతం నుంచి ప్రారంభమవుతుంది. ఈ రేటు తగ్గింపు కారణంగా గృహ రుణ వడ్డీ మొత్తం మరింత అందుబాటులోకి వచ్చిందని నిపుణులు చెబుతున్నారు. ఈ కొత్త రేట్లు ఏప్రిల్ 28 నుంచి అమల్లోకి వచ్చాయి. సాధారణంగా గృహ రుణాలను రెండు వర్గాలుగా వర్గీకరిస్తూ ఉంటారు ఫిక్స్‌డ్ రేటు గృహ రుణాలు, ఫ్లోటింగ్ రేటు గృహ రుణాలు. ఈ రేటు తగ్గింపు ఫ్లోటింగ్ రేటు గృహ రుణాలకు ప్రయోజనం చేకూరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఫ్లోటింగ్ వడ్డీ రేటు గృహ రుణం బెంచ్‌మార్క్ రేటుపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి బెంచ్‌మార్క్ రేటు మారినప్పుడల్లా వడ్డీ రేటు సవరించి కొత్త వడ్డీ రేటును వసూలు చేస్తారు. సాధారణంగా ఫిక్స్‌డ్ వడ్డీ రేటుతో వచ్చే గృహ రుణాలు పోలిస్తే ఫ్లోటింగ్ వడ్డీ రేట్లు చౌకగా ఉంటాయి. ఫిక్స్‌డ్ వడ్డీ రేట్లు ఫ్లోటింగ్ వడ్డీ రేట్ల కంటే 1 శాతం నుంచి 2.5 శాతం వరకు ఎక్కువగా ఉంటాయి. ఫ్లోటింగ్ వడ్డీ రేటులో పెరుగుదల, తగ్గుదల తాత్కాలికమే, ఎందుకంటే ఇది మార్కెట్ ట్రెండ్‌లు, బెంచ్‌మార్క్ రేట్ల కదలిక మరియు బ్యాంక్ నిర్ణయించిన దాని ప్రకారం మారుతుంది. గృహ రుణాలు, ఇతర రుణాలు ఇప్పుడు బెంచ్‌మార్క్ రెపో రేటుతో అనుసంధానించి ఉంటాయి. కాబట్టి ఆర్‌బీఐ రెపో రేటుపై తీసుకునే నిర్ణయం మేరకు మీ గృహ రుణాలపై వడ్డీ రేట్లు ఆధారపడి ఉంటాయి.

# ఫ్లిప్‌కార్ట్‌లో ఆ ఈవీ బైక్ లాంచ్

## ఆ మేటర్‌లో తగ్గేదేలే



ప్రపంచవ్యాప్తంగా ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరుగుతుంది. టాప్ కంపెనీల నుంచి స్టార్టప్ కంపెనీల వరకు ఎలక్ట్రిక్ వాహనాలను మార్కెట్‌లో రిలీజ్ చేస్తున్నాయి. అయితే కొన్ని స్టార్టప్ ఈవీ కంపెనీలకు డీలర్‌షిప్ అనేది ప్రధాన సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో తమ వాహనాలను అందుబాటులో ఉంచడానికి ఈ-కామర్స్ సైట్ అయిన ఫ్లిప్‌కార్ట్ ద్వారా కూడా అమ్మకాలు చేస్తున్నాయి. ప్రముఖ ఈవీ కంపెనీ మేటర్ ఈవీ తన గేర్డ్ ఈవీ మోటార్ సైకిల్ అయిన గేర్‌ను ఫ్లిప్‌కార్ట్‌లో విక్రయిస్తున్నట్లు ప్రకటించింది. పముఖ ఈవీ కంపెనీ అయిన మేటర్ తన గేర్డ్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ అయిన ఏరాను ఈ కామర్స్ ప్లాట్‌ఫారమ్ ఫ్లిప్‌కార్ట్‌లో అమ్మకానికి అందుబాటులో ఉంచింది. రూ.1,83,308 (ఎక్స్- షోరూమ్) ప్రారంభ ధరకు ఈ బైక్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఫ్లిప్‌కార్ట్ 'బిగ్ సేవింగ్స్ డేస్ సేల్'తో పాటు మ్యాటర్ ఏరా లాంచ్ ప్రకటించారు. ముఖ్యంగా మేటర్ కంపెనీ ఈ సేల్‌లో ఈ బైక్ కొనుగోలు చేసిన వారికి ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తుంది. ఫ్లిప్‌కార్ట్‌లో ఈ బైక్‌ను కొనుగోలు చేసిన వారికి రూ.39,827 వరకు మల్టీ డిస్కౌంట్లతో పాటు ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఫ్లిప్‌కార్ట్‌లో అందించే ఆఫర్స్‌లో భాగంగా ప్రత్యేక లాంచ్ ధర, ఫ్లిప్‌కార్ట్ నుంచి ఫ్లాట్‌ఫారమ్ నిర్దిష్ట తగ్గింపు, పరిమిత-కాల క్రెడిట్ కార్డ్ ఆఫర్లు ఉన్నాయి. అధిక స్పెక్ మ్యాటర్ ఏరా 5000ం ఎలక్ట్రిక్ మోటార్ బైక్ ఆర్ రూ.1,93,826 (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. దేశంలో అధునాతన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల స్వీకరణను ప్రోత్సహించడానికి తీసుకునే చర్యల్లో భాగంగా ఈ స్కూటర్‌ను ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంచామని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఏరా స్పెసిఫికేషన్ల విషయానికి వస్తే మేటర్ ఏరా ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ సెగ్మెంట్‌కు మాన్యువల్ గేర్బాక్స్‌ను పరిచయం చేసింది. ఈ బైక్‌లో ఎకో, సిటీ, స్పోర్ట్ అనే మూడు రైడింగ్ మోడ్స్‌తో 4 స్పీడ్ ట్రాన్స్మిషన్ ఆకట్టుకుంటుంది. మేటర్ ఏరాఈవీ బైక్ వైవిధ్యమైన రైడ్ కాంబినేషన్లను అనుమతిస్తుంది. సాధారణంగా సాంప్రదాయ ఈవీలు అందించే దానికంటే ఎక్కువ డైనమిక్ అనుభవాన్ని కోరుకునే రైడర్లను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ బైక్ లిక్విడ్-కూల్డ్ పవర్ ట్రెయిన్‌తో ఆకట్టుకుటుంది. ఏరా 5 కేడబ్ల్యూహెచ్, ఐపీ67 రేటెడ్ బ్యాటరీతో కూడా వస్తుంది, ఇది ఒకే ఛార్జ్ పై 172 కిలోమీటర్ల వరకు మైలేజ్ అందిస్తుంది. ఈ బైక్ 2.8 సెకన్లలోపు 0 నుంచి 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. మేటర్ ఏరా నావిగేషన్, మీడియా, కాల్స్, ఓవర్-ది-ఎయిర్ అప్డేట్ కు మద్దతుతో 7 అంగుళాల టచ్ స్క్రీన్ డ్యాష్ బోర్డ్ ఉంది. ఈ బైక్‌లో హెరీమ్ ఛార్జింగ్ కోసం 5 ఏఎంపీ సాకెట్లకు అనుకూలమైన స్టాండర్డ్ ఆన్ బోర్డ్ ఛార్జర్ కూడా ఉంది. అలాగే రియల్ టైమ్ డేటా యాక్సెస్, రిమోట్ లాకింగ్, జియో-ఫెన్సింగ్, మెయిన్‌టెన్స్ అలెర్ట్స్ అందించే మొబైల్ యాప్ కూడా వస్తుంది.

# తగ్గేదేలే అక్షయ తృతీయ రోజు ఎంత బంగారం కొనుగోలు చేశారో తెలిస్తే షాకవుతారు!



ప్రతి సంవత్సరం బంగారం కొత్త శిఖరాలను తాకుతున్నప్పటికీ, గత మూడు సంవత్సరాలుగా బంగారం డిమాండ్ తగ్గలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారతదేశం ఏటా 700-800 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకుంటుంది. ఇదిలా ఉండగా, బుధవారం బలహీనమైన ప్రపంచ ధోరణుల మధ్య బంగారం ధరలు.. అక్షయ తృతీయ నాడు బంగారం కొనడం భారతదేశంలోని అనేక ప్రాంతాలలో ఒక సంప్రదాయం. ఎందుకంటే ఆ రోజున బంగారం కొనడం వల్ల శ్రేయస్సు లభిస్తుందని నమ్ముతారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో బంగారం ధరలు 10 గ్రాములకు రూ.99,500 నుండి రూ.99,900 మధ్య ట్రేడవుతున్నాయి. ఇది 2024లో అక్షయ తృతీయ నాడు రూ.72,300 కంటే 37.6 శాతం ఎక్కువ. అయితే, ఈ అక్షయ తృతీయ నాడు భారతదేశంలో దాదాపు రూ.12,000 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, సంబంధిత వస్తువుల అమ్మకాలు జరిగినట్లు అంచనా వేయగా, బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నప్పటికీ కొనుగోలుదారులకు అవి అడ్డంకులుగా అనిపించలేదని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ తెలిపింది.

# ఐఫోన్ 16ప్రోకు పోటీగా శాంసంగ్ నుంచి మరో సరికొత్త ఫోన్, ఫీచర్స్, ధర లీక్



రాబోయే ఫోన్ స్పెసిఫికేషన్లు, ధరకు సంబంధించిన సమాచారం లీక్ అయింది. జర్మన్ ప్రచురణ అయిన ఈ స్మార్ట్‌ఫోన్ ఫీచర్స్‌లను లీక్ చేసింది. ముఖ్యమైన ఫీచర్ గురించి చెప్పాలంటే టైటానియం ఫ్రేమ్‌తో వచ్చే ఈ..

శాంసంగ్ కంపెనీ కొత్త స్మార్ట్‌ఫోన్ శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్‌ను మే నెలలో వినియోగదారుల కోసం లాంచ్ చేయవచ్చు. అధికారికంగా ప్రారంభించటానికి ముందే ఈ రాబోయే ఫోన్ స్పెసిఫికేషన్లు, ధరకు సంబంధించిన సమాచారం లీక్ అయింది. జర్మన్ ప్రచురణ అయిన ఈ స్మార్ట్‌ఫోన్ ఫీచర్స్‌లను లీక్ చేసింది. ముఖ్యమైన ఫీచర్ గురించి చెప్పాలంటే టైటానియం ఫ్రేమ్‌తో వచ్చే ఈ ఫోన్ ముందు, వెనుక భాగంలో గ్లాస్ డిజైన్‌ను ఉపయోగించవచ్చు. లాంచ్ చేయడానికి ముందు ఈ ఫోన్‌లో ఏ ప్రత్యేక ఫీచర్లు ఉన్నాయో, ఈ హ్యాండ్‌సెట్ ధర ఎంత ఉంటుందో తెలుసుకుందాం. లీక్‌ల నుండి అందిన సమాచారం ప్రకారం.. స్క్రీన్‌ను కలిగి ఉండవచ్చు. 120 రిఫ్రెష్ రేట్ సపోర్ట్‌తో వచ్చే ఈ ఫోన్‌లో స్క్రీన్ రక్షణ కోసం కార్నింగ్ గొరిల్లా గ్లాస్ సిరామిక్ 2, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్ 2 లను ఉపయోగించవచ్చు. ప్రత్యేక ఫీచర్స్‌లు: దుమ్ము, నీటి నిరోధకత వంటి లక్షణాలతో పాటు, ఈ ఫోన్ భద్రత కోసం అల్ట్రాసోనిక్ ఫింగర్ ప్రింట్ సెన్సార్‌ను కూడా కలిగి ఉంటుందని భావిస్తున్నారు. ప్రాసెసర్: వేగం, మల్టీ టాస్కింగ్ కోసం, గెలాక్సీ %ూ%25 ఎడ్జ్‌లో 12 , 512 వరకు ఇంటర్నల్ స్టోరేజ్‌తో స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్ ఉంటుంది. కెమెరా సెటప్: ఈ ఫోన్ వెనుక భాగంలో 200-మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరా సెన్సార్‌తో పాటు 12-మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్ ఉంటుంది. ఇది కాకుండా సెల్ఫీ, వీడియో కాలింగ్ కోసం 12-మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా సెన్సార్ అందుబాటులో ఉంటుంది. కనెక్టివిటీ: 7తో వచ్చే ఈ స్మార్ట్‌ఫోన్, బ్లూటూత్ వెర్షన్ 5.4 సపోర్ట్ వంటి అనేక ఇతర ప్రత్యేక ఫీచర్లతో కూడా అందించబడుతుంది. బ్యాటరీ సామర్థ్యం: ఈ ఫోన్‌కు ప్రాణం పోసేందుకు శక్తివంతమైన 3900%పూ్ష్ర% బ్యాటరీని ఇవ్వవచ్చు. కానీ ప్రస్తుతం ఈ ఫోన్ ఎన్ని వాట్ల ఫాస్ట్ ఛార్జింగ్ సామర్థ్యంతో లాంచ్ అవుతుందనే దానిపై ఎటువంటి సమాచారం లేదు. జర్మనీలో శాంసంగ్‌కు చెందిన ఈ రాబోయే ఫ్లాగ్‌షిప్ ఫోన్ 256 %+దీ% స్టోరేజ్ వేరియంట్ ధర 1249 యూరోలు (సుమారు 1 లక్ష 19 వేల రూపాయలు), 512 % టాప్ వేరియంట్ ధర 1369 యూరోలు (సుమారు 1 లక్ష 30 వేల రూపాయలు) కావచ్చు. ఈ ధర పరిధిలో ఈ ఫోన్ ఐఫోన్ 16 ప్రోకి గట్టి పోటీని ఇవ్వగలదు.

# ప్రధాని శంకుస్థాపన చేసి యూనిటీ మాల్.. విశేషాలేంటో తెలుసా





విశాఖలో మరో భారీ మాల్ నిర్మాణం కాబోతోంది. చేనేత హస్త కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యంతో యూనిటీ మాల్ ఏర్పాటు కానుంది. 172 కోట్ల రూపాయల వ్యయంతో భీమిలి బీచ్ రోడ్‌లో నిర్మించే యూనిటీ మాల్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. ఈ భవనంలో.. షాపులు, కన్వెన్షన్ సెంటర్, రెస్టారెంట్లు, మినీ థియేటర్లు అందుబాటులోకి రానున్నాయి. విశాఖలో మరో భారీ మాల్ నిర్మాణం కాబోతోంది. చేనేత హస్త కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యంతో యూనిటీ మాల్ ఏర్పాటు కానుంది. 172 కోట్ల రూపాయల వ్యయంతో భీమిలి బీచ్ రోడ్‌లో నిర్మించే యూనిటీ మాల్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. జీ ప్లస్ ఫోర్‌గా నిర్మించే ఈ భవనంలో.. షాపులు, కన్వెన్షన్ సెంటర్, రెస్టారెంట్లు, మినీ థియేటర్లు కూడా ఉంటాయి. విశాఖ భీమిలి బీచ్‌రోడ్డులో తిమ్మాపురం వద్ద యూనిటీ మాల్ నిర్మాణం జరుగుతుంది. రామానాయుడు స్టూడియో ఉన్న ప్రాంతంలో కొండ దిగువన ఈ వాణిజ్య సముదాయాన్ని నిర్మించనున్నారు. రూ. 172 కోట్లతో ఈ మాల్ నిర్మాణానికి అమరావతి నుంచి ప్రధానమంత్రి మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు., మిలి బీచ్ రోడ్ లో నిర్మాణం తలపెట్టిన యూనిటీ మాల్.. హస్తకళలు, చేనేత వృత్తులను ప్రోత్సహించేందుకు అందుబాటులోకి తెస్తున్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఇటువంటి మాల్స్ ఏర్పాటుచేస్తోంది. అందులో ఏపీకి కేటాయించిన మాల్ తిమ్మాపురంలో నిర్మిస్తున్నారు. యూనిటీ మాల్‌కు విశాఖ రూరల్ మండలం మధురవాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 462/2 లో అయిదు ఎకరాల భూమిని కేటాయించారు. బీచ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఈ స్థలంలో 3.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో యూనిటీ మాల్ నిర్మిస్తారు. జీ౦4 అంతస్తులో మాల్ నిర్మాణం జరుగుతుంది. నిర్మాణ బాధ్యత ను ఏపీఐఐసీకి అప్పగించారు. భవన నిర్మాణానికి 110 కోట్ల రూపాయలు కేటాయించారు. మాల్ నిర్మాణం పూర్తయిన తరువాత షాపుల ఇంటీరియర్ డెకరేషన్, ఇతర నిర్వహణ, వసతులకు మరో 62 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 86 కోట్ల రూపాయలు విడుదల చేసింది. మాల్ నిర్మాణం పూర్తయిన తరువాత నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యత చేనేత జౌళి శాఖకు అప్పగించనున్నారు.

యూనిటీ మాల్‌లో ఏయే అంతస్తులో..


యూనిటీ మాల్‌లో మొదటి రెండు అంతస్తుల్లో 62 షాపులు నిర్మించనున్నారు. ఇందులో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన హస్త కళాకారులకు కేటాయిస్తారు. ఏపీకి చెందిన వారికి 26 షాపులు.. మిగిలిన రాష్ట్రాలకు చెందిన వారికి 36 షాపులు కేటాయిస్తారు. మూడో అంతస్తు నుంచి బీచ్ ను చూసే విధంగా చక్కటి వ్యూ పాయింట్ ఏర్పాటు చేస్తారు. నాలుగో అంతస్తులో కన్వెన్షన్ హాల్, రెండు మినీ థియేటర్లు, రిటైల్ స్టోర్లు, రెస్టారెంట్లు, రిక్రియేషన్ జోన్, ఫిట్‌నెస్ సెంటర్, ఫర్నీచర్ స్టోర్లు ఉంటాయి. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్.. దేశంలో తయారుచేసే చేతివృత్తులు ఈ యూనిటీ మాల్‌లో విక్రయిస్తారు.

ఏటికొప్పాక బొమ్మల నుంచి..

యూనిటీ మాల్‌లో.. ఉదాహరణకు ఏటికొప్పాక బొమ్మలకు ప్రోత్సహిస్తారు. అలాగే ప్రసిద్ధి చెందిన చేనేత వస్త్రాలు, ఈశాన్య భారతంలో చేతివృత్తి ఉత్పత్తులు వంటివి ఇక్కడ అమ్మకాలు చేస్తారు. అలాగే దేశీయంగా భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తులకు ప్రోత్సాహం, పర్యాటం అభివృద్ధి పీఎం ఏక్తామాల్ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం. ఈ నిర్మాణానికి కేపీసీకి బిడ్ దక్కింది. వచ్చే ఏడాది మార్చికల్లా పనులు పూర్తిచేయాల్సి ఉంటుంది.


# గత మూడేళ్లలో భారత యూట్యూబర్లు ఎంత సంపాదించారో తెలుసా










ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి, వారి సంఖ్యను పెంచడానికి రాబోయే రెండేళ్లలో రూ. 850 కోట్లు పెట్టుబడి పెట్టనుందని నీల్ మోహన్ ప్రకటించారు.. భారతదేశంలో సోషల్ మీడియాలో సృష్టిస్తున్న కంటెంట్ మొత్తం ఇప్పుడు అపారమైనది. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో కంటెంట్‌ను పోస్ట్ చేసే వారి సంఖ్య సంవత్సరం నుండి సంవత్సరం గణనీయంగా పెరుగుతోంది. మారుమూల కుగ్రామంలో ఒక సాధారణ అమ్మాయి కూడా రీల్స్ తయారు చేస్తోంది. ఇది మాత్రమే కాదు, వారు డబ్బు కూడా సంపాదిస్తున్నారు. వారు ఎంత డబ్బు సంపాదిస్తున్నారో అంచనా వేయడానికి యూట్యూబ్ సీఈఓ నీల్ మోహన్ స్వయంగా గణాంకాలను అందించారు. భారతదేశంలో సోషల్ మీడియాలో సృష్టిస్తున్న కంటెంట్ మొత్తం ఇప్పుడు అపారమైనది. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో కంటెంట్‌ను పోస్ట్ చేసే వారి సంఖ్య సంవత్సరం నుండి సంవత్సరం గణనీయంగా పెరుగుతోంది. మారుమూల కుగ్రామంలో ఒక సాధారణ అమ్మాయి కూడా రీల్స్ తయారు చేస్తోంది. ఇది మాత్రమే కాదు, వారు డబ్బు కూడా సంపాదిస్తున్నారు. వారు ఎంత డబ్బు సంపాదిస్తున్నారో అంచనా వేయడానికి యూట్యూబ్ సీఈఓ నీల్ మోహన్ స్వయంగా గణాంకాలను అందించారు.

**1 / 5**

ముంబైలోని జియో కన్వెన్షన్ సెంటర్‌లో ఈరోజు ప్రారంభమైన %ఔూఎజుూ% సమ్మిట్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన నీల్ మోహన్, భారతదేశ సృష్టికర్త ఆర్థిక వ్యవస్థ ఎలా వృద్ధి చెందిందో మాట్లాడారు. భారతదేశంలోని కంటెంట్ సృష్టికర్తలకు యూట్యూబ్ గత మూడేళ్లలో రూ.21,000 కోట్లు ఇచ్చిందని ఆయన అన్నారు. ముంబైలోని జియో కన్వెన్షన్ సెంటర్‌లో ఈరోజు ప్రారంభమైన సమ్మిట్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నీల్ మోహన్, భారతదేశ సృష్టికర్త ఆర్థిక వ్యవస్థ ఎలా వృద్ధి చెందిందో మాట్లాడారు. భారతదేశంలోని కంటెంట్ సృష్టికర్తలకు యూట్యూబ్ గత మూడేళ్లలో రూ.21,000 కోట్లు ఇచ్చిందని ఆయన అన్నారు.

**2 / 5**

గత సంవత్సరం 100 మిలియన్లకు పైగా భారతీయ యూట్యూబ్ ఛానెల్‌లు వీడియో కంటెంట్‌ను అప్‌లోడ్ చేశాయి. ఒక సంవత్సరంలో 1 మిలియన్ కంటే ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్‌లను కలిగి ఉన్న భారతీయ యూట్యూబ్ ఛానెల్‌ల సంఖ్య 11,000 నుండి 15,000కి పెరిగిందని యూట్యూబ్ సీఈఓ నీల్ మోహన్ వేవ్స్ సమ్మిట్‌లో వెల్లడించారు. గత సంవత్సరం 100 మిలియన్లకు పైగా భారతీయ యూట్యూబ్ ఛానెల్‌లు వీడియో కంటెంట్‌ను అప్‌లోడ్ చేశాయి. ఒక సంవత్సరంలో 1 మిలియన్ కంటే ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్‌లను కలిగి ఉన్న భారతీయ యూట్యూబ్ ఛానెల్‌ల సంఖ్య 11,000 నుండి 15,000కి పెరిగిందని యూట్యూబ్ సీఈఓ నీల్ మోహన్ వేవ్స్ సమ్మిట్‌లో వెల్లడించారు.

**3 / 5**

ప్రధాని మోడీకి అత్యధిక ఫాలోవర్స్: ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్ ఛానల్ ఉన్న అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభుత్వ నాయకుడు నరేంద్ర మోడీ. నరేంద్ర మోడీ యూట్యూబ్ ఛానల్ కు 2.5 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్‌లో అత్యధిక ఫాలోవర్లు ఉన్న ప్రభుత్వ నాయకుడు నరేంద్ర మోడీ అని నీల్ మోహన్ అన్నారు. ప్రధాని మోడీకి అత్యధిక ఫాలోవర్స్: ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్ ఛానల్ ఉన్న అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభుత్వ నాయకుడు నరేంద్ర మోడీ. నరేంద్ర మోడీ యూట్యూబ్ ఛానల్ కు 2.5 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్‌లో అత్యధిక ఫాలోవర్లు ఉన్న ప్రభుత్వ నాయకుడు నరేంద్ర మోడీ అని నీల్ మోహన్ అన్నారు.

**4 / 5**

భారతదేశంలో కంటెంట్‌ను సృష్టించగల స్థానిక ప్రతిభను పెంపొందించడానికి %శీబుబఎవ% కట్టుబడి ఉంది. భారతీయ కంటెంట్ సృష్టికర్తల వీడియోల ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి, వారి సంఖ్యను పెంచడానికి రాబోయే రెండేళ్లలో %శీబుబఎవ% రూ. 850 కోట్లు పెట్టుబడి పెట్టనుందని నీల్ మోహన్ ప్రకటించారు. భారతదేశంలో కంటెంట్‌ను సృష్టించగల స్థానిక ప్రతిభను పెంపొందించడానికి కట్టుబడి ఉంది. భారతీయ కంటెంట్ సృష్టికర్తల వీడియోల ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి, వారి సంఖ్యను పెంచడానికి రాబోయే రెండేళ్లలో %శీబుబఎవ% రూ. 850 కోట్లు పెట్టుబడి పెట్టనుందని నీల్ మోహన్ ప్రకటించారు.




# తంగం చూపుల్లో తడిసి ముద్దయ్యేలా..!

శ్రీదేవి తనయురాలు తెరంగేట్రం అనగానే అటు బాలీవుడ్ లోనే కాదు సౌత్ లో కూడా ఆమె గురించి డిస్కషన్స్ పెట్టారు. 2018 లో దడక్ తో ఎంట్రీ ఇచ్చిన జాన్వి కపూర్ ఒక్కో సినిమా చేస్తూ ప్రేక్షకులకు దగ్గరవుతూ వచ్చింది. ఇక సౌత్ లో ఆమెకు ఉన్న క్రేజ్ చూసి ఎన్టీఆర్ దేవర సినిమాకు ఓకే చెప్పింది. తెలుగు తెర మీద జాన్వి అందాల ప్రదర్శన దేవర్ 1కు కలిసి వచ్చిందని చెప్పొచ్చు. ఇక దేవర 1 తర్వాత వెంటనే చరణ్ తో కూడా లక్కీ ఛాన్స్ పట్టేసింది. చరణ్ బుచ్చి బాబు కాంబో సినిమాలో జాన్వి కథానాయికగా నటిస్తుంది. వీటితో పాటు బాలీవుడ్ సినిమాలు కూడా చేస్తుంది. ఐతే దేవర తో సౌత్ ఆడియన్స్ ముఖ్యంగా తెలుగు ప్రేక్షకుల ప్రేమను రుచి చూసిన జాన్వి కపూర్ ఇక్కడే వరుస సినిమాలు చేయాలని చూస్తుంది. ఐతే సినిమాలతోనే కాదు తన ఫోటో షూట్స్ తో కూడా జాన్వి కపూర్ ఆడియన్స్ ని మెప్పిస్తుంది. చూపు తిప్పుకోలేని విధంగా జాన్వి అందాల జాతర తన ఫాలోవర్స్ కు స్పెషల్ ట్రీట్ అందిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు మరో క్రేజీ ఫోటో షూట్ తో జాన్వి అదరగొట్టేస్తుంది. లైట్ కలర్ డ్రస్ తో లూజ్ హెయిర్ వేసుకుని అలా తన ఓర చూపులతో మత్తుజల్లేస్తుంది అమ్మడు. అలా తనను చూస్తూ ఉండిపోవాల్సిందే అనేంతగా అమ్మడి లుక్స్ ఉన్నాయి. దేవరలో తంగం గా తన అందచందాలతో అదరగొట్టిన జాన్వి కపూర్ ఓ పక్క నటిగా తనని తాను ప్రూవ్ చేసుకుంటూనే మరోపక్క గ్లామర్ పరంగా తన స్ట్రెంగ్త్ చూపిస్తుంది. జాన్వి చేసే ఫోటో షూట్స్ కి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. ఆమె గ్లామర్ షోకి పిచ్చెక్కిపోతున్న ఫాలోవర్స్ చాలామంది ఉన్నారు. తెలుగులో తంగం అదే మన జాన్వి ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ కాగా కచ్చితంగా రాబోతున్న సినిమాలతో అమ్మడు మరింత క్రేజ్ తెచ్చుకుంటుందని చెప్పొచ్చు. ఈమధ్య తెలుగు సినిమాలు పాన్ ఇండియా వైడ్ గా సత్తా చాటుతున్న ఈ టైం లో జాన్వి కపూర్ కూడా ఇక్కడే ఎక్కువ ఫోకస్ చేయాలని చూస్తుంది. అటు సినిమాలు ఇటు ఫోటో షూట్స్ రెండు బ్యాలెన్స్ చేస్తూ జాన్వి దుమ్ముదులిపేస్తుంది.



# కేథరిన్ మూడ్ ఛేంజ్ అయినట్టుందే..!

కేథరిన్ థ్రెసా పరిచయం అవసరం లేదు. టాలీవుడ్ లో అగ్ర కథానాయకుల సరసన నటించింది ఈ బ్యూటీ. బన్ని సరసన %-%సరైనోడు%-% చిత్రంలో లేడీ ఎమ్మెల్యేగా చక్కని నటనతో ఆకట్టుకున్న కేథరిన్ థ్రెసా కెరీర్ లో నటించినవి కొన్ని సినిమాలే అయినా తనకంటూ నటిగా ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. / బెల్లంకొండ సరసన %-%జయ జానకి నాయక%-% చిత్రంలో.. కళ్యాణ్ రామ్ సరసన -%బింబిసార - అనే పునర్జన్మల నేపథ్యంలోని ఫాంటసీ డ్రామాలో నటించింది. %-%మాచర్ల నియోజకవర్గం%-%లో నితిన్ సరసన నటించింది. కానీ వీటిలో బింబిసార మాత్రమే హిట్టు. ఇతర సినిమాలు తనకు కలిసి రాలేదు. చిరు వాల్తేరు వీరయ్యలోను ఈ బ్యూటీ కనిపించింది. కానీ ఇటీవల చాలా కాలంగా తెలుగు చిత్రసీమకు దూరమైంది. ప్రస్తుతం సోషల్ మీడియాల్లో అభిమానులకు చేరువగానే ఉన్న ఈ బ్యూటీ తాజా హాలి ఫోటోషూట్ వైరల్ అవుతోంది. కేథరిన్ కిల్లర్ హాలి లుక్ మతులు చెడగొడుతోంది. అందమైన థై స్లిట్ ఫ్రాకులో కేథరిన్ చెలరేగి ఫోజులిచ్చింది. ఈ ఫోటోషూట్ కి కేథరిన్ ఆసక్తికర క్యాప్షన్ ఇచ్చింది. ఒకటే డ్రెస్ కానీ..మల్టిపుల్ అంటూ ఆసమూడ్స్ క్తికర క్యాప్షన్ ని ఇచ్చింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఇటీవల సినిమాల్లేవ్ కాబట్టి కేథరిన్ ఆల్టర్నేట్ ఆదాయ మార్గాలను ఎంపిక చేసుకుంది. సోషల్ మీడియాల్లో నిరంతరం గ్లామరస్ ఫోటోషూట్లు షేర్ చేస్తూ ఫాలోవర్స్ ని పెంచుకుంటున్న కేథరిన్ ఇటీవల పాపులర్ రేస్ కోర్స్ (హార్స్ రైడింగ్) సంస్థతో డీల్ కుదుర్చుకుంది. అందుకు సంబంధించిన వీడియో ఇన్ స్టాలో షేర్ చేసింది కేథరిన్.






# ట్రెడిషనల్ లుక్స్ తోనే భాగ్యశ్రీ హై గ్లామర్ ట్రీట్



తెలుగు సినిమా రంగంలో తన ప్రత్యేకమైన అందంతో యువత హృదయాలను గెలుచుకున్న భాగ్యశ్రీ బోర్సే, తాజాగా మరోసారి తన సోషల్ మీడియాలో ప్రత్యేకమైన లుక్స్ తో ఆకట్టుకుంటోంది. గుండెల్ని తాకే ఎరుపు డ్రెస్ లో భాగ్యశ్రీ చూపిన స్టిల్ ప్యూర్ మ్యాజిక్ అని చెప్పొచ్చు. ఈ ఫోటోల్లో ఆమె చూపులు, చిరునవ్వు నెటిజన్లను మంత్రముగ్ధులను చేశాయి. / భాగ్యశ్రీ కెరీర్ హిందీ చిత్రం యారియాన్ 2 ద్వారా ప్రారంభమైంది. ఆ తర్వాత తెలుగులో హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన మిస్టర్ బచ్చన్ చిత్రంతో పరిచయం అయింది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ తన గ్లామర్ ప్రెజెన్స్‌తో యూత్‌ని బాగా ఆకర్షించింది. అయితే ఈ సినిమా ఆశించిన విజయం సాధించకపోయినప్పటికీ ఆమె అందానికి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ తగ్గలేదు. ప్రస్తుతం భాగ్యశ్రీ విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో రూపొందుతోన్న పాన్-ఇండియా చిత్రం %ఎణ%12లో కథానాయికగా నటిస్తూ మరింత గుర్తింపును అందుకునే దిశగా అడుగులు వేస్తోంది. అలాగే రామ్ పోతినేని తో కూడా ఒక సినిమా చేసేందుకు సిద్ధమైంది. అమ్మడు ఇండస్ట్రీలో గట్టిగానే ఆఫర్స్ అందుకుంటోంది. ఇక లేటెస్ట్ ఫోటోషూట్‌లో భాగ్యశ్రీ ఎరుపు డ్రెస్ లో సంప్రదాయిక లుక్స్ తో పాటు, లేటెస్ట్ గ్లామర్ హంగులతో ఆకట్టుకుంటోంది. ఆమె బొంగురు జుట్టు, తేలికైన ఆభరణాలు ఆమె లుక్‌కు అదనపు ఆకర్షణను తెచ్చిపెట్టాయి. ప్రస్తుతం ఆమె దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న మరో చిత్రంలో కూడా నటించనుంది. భాగ్యశ్రీ తన ఫోటోషూట్‌లతో, నిత్యం సోషల్ మీడియా ద్వారా అభిమానులను మెప్పించడంలో ముందుంది. ఈ లేటెస్ట్ ఫోటోలు ఆమె వింటేజ్ అందానికి ఒక నిదర్శనమని చెప్పుకోవచ్చు. ఆమె కెరీర్‌లో సక్సెస్ ల్యాండ్‌మార్క్ సాధిస్తే, భాగ్యశ్రీని నెక్స్ట్ జనరేషన్ స్టార్ హీరోయిన్‌గా వెలుగుతుందని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రస్తుతం ఇండస్ట్రీలో హీరోయిన్స్ కొరత ఉంది. సీనియర్ బ్యూటీలు ఫామ్ లో లేరు. సక్సెస్ ట్రాక్ లో ఉన్న బ్యూటీలు బిజీగా ఉన్నారు. కాబట్టి ఓ వర్గం హీరోలకు హీరోయిన్స్ కావాల్సి ఉంది. ఈ తరుణంలో భాగ్య శ్రీకి మంచి అవకాశాలు వచ్చే ఛాన్స్ ఉంది. ఇక తన ఫోటోల ద్వారా భాగ్యశ్రీ అందం, అభినయం రెండింటినీ బలంగా చాటుతోంది. మరి ఆమె తర్వాతి చిత్రాలు మరింత గుర్తింపు తీసుకువస్తాయో లేదో చూడాలి!





# చీరకట్టులో కవ్విస్తున్న రుక్మిణి అందం





కన్నడ భామ రుక్మిణి వసంత్ 'సప్తసాగరాలు దాటి' మూవీ సిరీస్ తో మంచి గుర్తింపు అందుకుంది. అందులో సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత కన్నడ నాట రుక్మిణి స్టార్ట్ హీరోయిన్ గా మారిపోయింది. ఇక తెలుగు, తమిళ్ భాషలలో కూడా తెరంగేట్రం చేసింది. తెలుగులోకి ఇప్పటికే 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో రుక్మిణి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ పెద్దగా ఆకట్టుకోలేదు. / కన్నడంలో 'బగీరా' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. శివరాజ్ కుమార్ తో 'భారతి రంగల్' మూవీ రీసెంట్ గా రిలీజ్ అయ్యి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఇక తమిళంలో విజయ్ సేతుపతి కి జోడీగా 'ఏస్' అనే సినిమా చేస్తోంది. అలాగే శివ కార్తికేయన్ ఏ ఆర్ మురుగదాస్ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న చిత్రంలో కూడా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా చేస్తోంది. తెలుగులో కొన్ని సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తోంది. ఇలా మెల్లగా ఒక్కో మెట్టు ఎక్కుతూ తన టాలెంట్ తో రుక్మిణి వసంత్ అందరికి చేరువ అవుతోంది. మరీ ఎక్కువగా గ్లామర్ అవుట్ ఫిట్ లతో కనిపించకపోయిన చక్కనైన చీరకట్టులో కూడా రుక్మిణి వసంత్ సమ్మోహనం చేస్తోంది. అందుకే ఆమెకి కుర్రాళ్ళు ఫ్యాన్స్ గా మారిపోతున్నారు. ఈ బ్యూటీని తెలుగులో మంచి సక్సెస్ ఫుల్ మూవీలో చూడాలని ఆమె ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే రుక్మిణి వసంత్ ఇన్ స్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన అప్డేట్స్ ని షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె చేసిన బగీరా మూవీ ఓటీటీలోకి వచ్చింది. ఇందులో ఆమె లుక్స్ కి సంబందించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చీరకట్టులో చాలా చక్కగా రుక్మిణి ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. మెస్మరైజ్ చేసే అందంతో, మాయ చేసే నవ్వుతో ఇట్టే ఆకట్టుకుంటుంది. ఈ ఫోటోలు ప్రస్తుతం ట్రెండ్ అవుతున్నాయి. పాన్ ఇండియా రేంజ్ లో ఒక్క సక్సెస్ పడితే ఆమె రేంజ్ అమాంతం పెరిగిపోతుందని ఫ్యాన్స్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332